

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లతో పాటు పింఛన్ల పంపిణీ సందర్భంగా మంగళవారం బైకులపై వెళ్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావులు

నేడు మచిలీపట్నానికి సీఎం చంద్రబాబు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం మచిలీపట్నంలో నిర్వహించనున్న స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో పాల్గొనేందుకు రానున్నారు. ఏర్పాట్లను మంత్రులు కొల్లు రవీంద్ర, పి.నారాయణలతోపాటు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు తాడేపల్లిలోని ఆయన నివాస గృహం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.20 గంటలకు మచిలీపట్నంలోని ఆంధ్రజాతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. ఆ తరువాత ఆంధ్ర జాతీయ కళాశాల ప్రాంతంలో నిర్వహించే స్వచ్ఛతే సేవలో పాల్గొంటారు. 10.45 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి కోనేరు సెంటరులో సుందరీకరణ పనులు పరిశీలిస్తారు. తరువాత 11.05 గంటలకు బస్టాండ్ సమీపంలో టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించే సభలో పాల్గొని 12.55 గంటల వరకు సభలో పాల్గొన్నవారితో ముఖాముఖి నిర్వహించడంతోపాటు సందేశం అందిస్తారు. తిరిగి మధ్యాహ్నం 1.05 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి ఆంధ్రజాతీయ కళాశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుని 1.10 గంటలకు అక్కడ నుంచి బయలుదేరతారు. 1.30 గంటలకు తాడేపల్లిలో నివాస గృహానికి చేరుకుంటారు. మంత్రులు కొల్లు రవీంద్ర, పి.నారాయణలతో పాటు కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ గంగాధరరావులు ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాల్లో ఏర్పాట్లు పర్యవేక్షించారు.

బాపూ స్ఫూర్తి.. ప్రగతి దీప్తి

దేశం అభివృద్ధి చెందడం అంటే.. అద్దాల మేడలు రంగుల గోడలు కాదు.. పౌరుల నైతికాభివృద్ధే నిజమైన అభివృద్ధి – గాంధీజీ

ప్రకృతి సిద్ధమైన రంగులు, ఆకులు, పువ్వులతో రూపుదిద్దుకునే పెడన కలంకారీ ఉత్పత్తులకు దేశ, విదేశాల్లో మంచి ఆదరణ ఉంది. సందర్శకులతో పెడన వీధులు కళకళలాడుతున్నాయి. దాదాపు 5వేల మంది కార్మికులు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. పెడనతో పాటు కప్పలదొడ్డి, పోలవరం గ్రామాల్లోనూ కలంకారీ విస్తరించింది. బాపూ కోరుకున్నట్లు గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తోంది. తద్వారా గ్రామీణ ఉపాధిని కలంకారీ పెంపొందిస్తోంది. బెడ్ షీట్లు, డ్రెస్ మెటీరియల్స్, ఫర్నిషింగ్‌లు, కుర్తీలు, చందేరీ, మహేశ్వరీ, కాటన్, సిల్క్, చీరలు, దుప్పట్లు రూపుదిద్దుకుంటున్నాయి. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైనింగ్ విద్యార్థులు పెడన వచ్చి డిజైన్లను మరింత ఆకర్షణీయంగా రూపొందిద్దడంలో ఇక్కడి కళాకారులకు తర్ఫీదునిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పల్లెల్లో కామన్ ఫెసిలిటీ సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, పెడన



కలంకారీ హస్తకళ

100 రోజుల్లో పల్లెకు నిధులు


పంచాయతీలకు కేటాయించే ఆర్థిక సంఘ నిధులను గత వైకాపా ప్రభుత్వం దారి మళ్లించింది. కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో పంచాయతీలకు రావాల్సిన ఆర్థిక సంఘ నిధులు విడుదల చేసింది. జిల్లాలో 479 పంచాయతీలకు టైడ్ నిధులు రూ.14.19 కోట్లు, అన్‌టైడ్ రూ.9.46 కోట్ల చొప్పున మొత్తం రూ.23.65 కోట్లు విడుదల అయ్యాయి. ఆయా గ్రామాల్లో వసతులు కల్పించడంతో పాటు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే గ్రామాల్లోని సంపద కేంద్రాలను వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన

★ జిల్లాలోని 31,336 స్వయం సహాయక సంఘాల్లోని మహిళలు బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి పథకాలను ఏర్పాటు చేసుకుని ఆదాయం పొందుతుంటారు. వైకాపా ప్రభుత్వం వీటి నిర్వీర్యం చేసింది. గత ప్రభుత్వంలో సంఘాలు రూ.20 లక్షల వరకు రుణం తీసుకున్నా రూ.3లక్షలకు మాత్రమే వడ్డీ రాయితీ వర్తింప చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.10లక్షల వరకు వడ్డీ రాయితీ అందించాలని నిర్ణయించడంతో మహిళలు స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు.

రూ.115 కోట్ల ఉపాధి నిధులతో పనులు





ఉపాధి హామీ నిధులను గత వైకాపా ప్రభుత్వం మళ్లించడంతో గ్రామాల్లో అంతర్గత రహదారులు, శ్మశాన వాటికలు, డ్రెయిన్లు అధ్వానంగా తయారయ్యాయి. కూటమి ప్రభుత్వం పల్లె పండగ పేరిట ప్రతి మండలానికి రూ.3కోట్ల వరకు కేటాయించారు. ఇప్పటికే రూ.115 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. గ్రామాల్లో అంతర్గత రోడ్లు, శ్మశాన వాటికలు, సీసీడ్రైన్ల పనులు చేపడుతున్నారు.

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలంటూ గాంధీ మహాత్ముడు ఆకాంక్షించారు. కానీ గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామాల ప్రగతి పూర్తిగా గాలికొదిలేసింది. దీంతో ఐదేళ్లూ అన్ని పంచాయతీలు నిధులు లేక తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నాయి. అన్ని వర్గాల ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అలాంటి సంక్షోభం నుంచి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చొరవతో ప్రగతి దిశగా అడుగులు పడుతున్నాయి. గాంధీ జయంతి సందర్భంగా వివిధ అంశాలపై ప్రత్యేక కథనం.


– మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

మహిళా అక్షరాస్యతలో వ్యత్యాసం

ఉమ్మడి జిల్లాలో 2011 లెక్కల ప్రకారం సగటు అక్షరాస్యత **73.74%**

గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు: **63.56%**

★ గాంధీజీ ఆకాంక్షలకు అనుగుణంగా మహిళలు నూరుశాతం అక్షరాస్యత దిశగా అందరూ అడుగులు వేయాల్సి ఉంది.



పల్లెల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి
గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు

3249 రోజులుగా స్వచ్ఛ ఉద్యమం

చల్లపల్లి, న్యూస్‌టుడే

స్వచ్ఛ భారతావనిని నేనెంతో ప్రేమిస్తానను మహాత్ముని మాటలను అక్షరాలా అమలు చేసి చూపుతోంది చల్లపల్లి ఉద్యమం. ఇందుకు గ్రామస్థులు స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు అంకితమయ్యారు. 3249 రోజులుగా గ్రామంలోని మురుగు కల్వర్టులను, చెత్త గుట్టలను శుభ్రం చేస్తూ కర్మ వీరులు విశ్రమించక ముందుకు సాగుతున్నారు. ఇందుకు ముందుండి నడిపిస్తున్నది స్వచ్ఛ యోధుడు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్. వృత్తులకే కాకుండా సమాజానికి చికిత్స ప్రారంభించారు ఆయన. ఆయనతో డాక్టర్ టి.పద్మావతి, పలువురు కార్యకర్తలు భుజం భుజం కలిపి అడుగులు వేస్తున్నారు. మరెన్నో గ్రామాలు, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. 2014 నవంబరు 12న డాక్టర్ డి.ఆర్.కె. ప్రసాద్ చీపురు పట్టుకుని శుభ్రం చేసుకుంటూ ముందుకు వెళుతుంటే ఆయన వెంట మరికొంత మంది నడిచారు.

స్ఫూర్తి పాఠాలెన్నో..

★ తెల్లవారుజామునే లేచి ఉదయం 4.30 గంటల నుంచే తలపై దీపాలు ధరించి... చీపుర్లు, పారలు, కత్తులు, గొర్రులు, పిచ్చి మొక్కల తొలగింపు యంత్రాలతో చెత్త, వ్యర్థాలపై యుద్ధమే చేస్తారు. ట్రాక్టర్ల కొద్దీ సేకరించిన వ్యర్థాలను డంపింగ్‌యార్డుకు తరలిస్తారు. దాదాపు గత పదేళ్లుగా ఇదే కర్తవ్యాన్ని మనసా, వాచా, కర్మణా కార్యకర్తలు పాటిస్తున్నారు. ప్రస్తుతం చల్లపల్లి రహదారుల రూపురేఖలు మారిపోయాయి. ★ ప్రతి రహదారి వెంట మొక్కలను నాటి ఉద్యానవనాలుగా తీర్చిదిద్దారు. ఇప్పటి వరకు 30 వేల మొక్కలకు పైగా నాటి సంరక్షిస్తున్నారు.



స్వచ్ఛ సేవతో అద్దంలా పల్లె దారి

యువతకు మార్గదర్శనం



గాంధీజీ జీవితానికి సంబంధించిన ఫొటోలు

పటమట, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ గురించి నేటి తరానికి తెలియజేసేందుకు విజయవాడ నాస్తిక కేంద్రం ఆవరణలో వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో గాంధీ నేషనల్ మ్యూజియం నుంచి ఫొటోలు సేకరించి 'బాపు దర్శన్' పేరుతో 2019లో ప్రదర్శనశాల ఏర్పాటు చేశారు. మహాత్ముడి బాల్యం, విద్యాభ్యాసం, విదేశీ విద్య, స్వాతంత్ర్యం పోరాటం తదితర అంశాలు తెలియజేసేలా ఫొటోలు ఉన్నాయి. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నారు.

మహాత్ముని బాటలోనే..



సేవాగ్రామ్ ఆశ్రమంలో మహాత్ముడితో మా కుటుంబ సభ్యులంతా రెండేళ్లు ఉన్నాం. ఆయన బాటలోనే నేటికీ నడుస్తున్నాం. నేటి తరం ఆయన గురించి తెలుసుకోవాలనే బాపు దర్శన్ ఏర్పాటు చేశాం.

- జి.రష్మి, బాపు దర్శన్ కార్యదర్శి

నేటి తరానికి ఆదర్శం



గాంధీజీ.. బ్రిటిష్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించిన మహనీయుడు. ఆయన జీవితం ప్రపంచానికే మార్గదర్శనం. నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలనే విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం.

- జి.సమరం, బాపు దర్శన్ ఛైర్మన్

అమ్మ పండగ.. అదిరిపోయేలా!

వెలిగిపోతున్న ఇంద్రకీలాద్రి ✪ తుది దశకు చేరిన దసరా ఏర్పాట్లు



ఘాట్‌రోడ్డులో..



కొండంతా ధగధగ


ఈనాడు డిజిటల్, అమరావతి, – న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు దుర్గగుడి వద్ద అన్ని ఏర్పాట్లు సిద్ధమవుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఈ ఏడాది అమ్మవారి పండగను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. ఉత్సవాల నిర్వహణ విషయంలో గతేడాది లోపాలను దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే ఈ ఉత్సవాలకు సంబంధించి ఇప్పటికే క్యూలైన్లు, స్నానఘాట్‌లు, పార్కింగ్ తదితర ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. ప్రకాశం బ్యారేజీలో నీరు అధికంగా ఉండడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దుర్గా, పద్మావతి ఘాట్‌ల వద్ద, హైదరాబాద్ నుంచి వచ్చే భక్తుల కోసం పున్నమి ఘాట్ల వద్ద జల్లు స్నానాలకు 700 షవర్లు ఏర్పాటు చేశారు.

ప్రసాదం కౌంటర్ మార్పు..

అమ్మవారిని దర్శించుకుని శివాలయం మెట్ల మార్గంలో బయటకు వచ్చేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కిందకు దిగిన తర్వాత శివాలయం మెట్ల సమీపంలో అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మల్లికార్జున మహామండపం గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్రసాదాల విక్రయాలను కనకదుర్గానగర్‌కు మంగళవారం మార్చారు. రెండు రోజులు ముందుగానే భక్తులకు కనకదుర్గానగర్‌లోని కౌంటర్లలో లడ్డు, చక్రపొంగలి, పులిహోర ప్రసాదాలను విక్రయిస్తున్నారు. దుర్గమ్మ దర్శనం చేసుకున్న భక్తులు మల్లేశ్వరాలయ మెట్లు మీదుగా మల్లికార్జున మహామండపానికి వచ్చిన వారు ప్రత్యేక క్యూలైన్‌లో అన్నప్రసాదం స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు. బఫే విధానంలో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

★ సాంస్కృతిక కార్యక్రమాల వేదిక ఎక్కడ ఏర్పాటు చేయాలన్న నిర్ణయంలో తీవ్ర ఆలస్యమైంది. సాంస్కృతిక కార్యక్రమాలకు హాజరయ్యే కళాకారులకు నేటి వరకు సమాచారం పంపలేదు. వేదికను కనకదుర్గానగర్ ఎంట్రెన్స్‌లో ఏర్పాటు చేయాలని నిర్ణయించి యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహించారు. దీంతో నవరాత్రుల్లో కళాకారుల ప్రదర్శనలకు మార్గం సుగమం అయ్యింది. దరఖాస్తులు 450 రాగా వాటిల్లో 300 వరకు ప్రదర్శనకు అవకాశం ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.



పూర్తయిన క్యూలైన్ల పనులు..

కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి నుంచి ఘాట్ రోడ్డు మీదుగా రెండు కి.మీల మేర నడుచుకుంటూ వెళ్లి భక్తులు అమ్మవారిని దర్శించుకునేలా ఐదు క్యూలైన్లను ఏర్పాటు చేశారు. గతేడాది ఉత్సవాలు ప్రారంభమయ్యే వరకు క్యూలైన్లు, కేశఖండనశాల పనులు జరిగాయి. ఈసారి అధికారులు అప్రమత్తమై రెండు రోజులు ముందుగానే పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం ఘాట్ రోడ్డులోని మొదటి మలుపు వద్ద రక్షణ గోడ పనులు తుది దశకు చేరుకున్నాయి. కొంతమేర క్యూలైన్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం రద్దీకి తగ్గట్లుగా క్యూలైన్ల సమీపంలోనే లగేజీ, పాదరక్షలు భద్రపర్చుకునేందుకు క్లాక్ రూములు ఏర్పాటు చేస్తున్నారు.

అన్నిచోట్లా అప్రమత్తం చేస్తూ..

అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను ఎక్కడికక్కడ అప్రమత్తం చేసేందుకు ప్రతిచోటా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. భక్తులు క్యూలైన్‌లో ఉన్నప్పుడు తోపులాటకు గురిచేసి విలువైన వస్తువులను అపహరించే ప్రయత్నం చేసే దొంగలున్నారు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక బోర్డులు అన్నిచోట్లా ఏర్పాటు చేశారు. ప్రసాదాల కౌంటర్లు.. అన్నదాన మార్గం చూపే బోర్డులు అన్ని చోట్లా సిద్ధం చేశారు. భక్తులు ఈ సూచికలను చూసుకుంటూ ఆయా కౌంటర్ల దగ్గరకు ఎవరినీ అడిగే అవసరం లేకుండా వెళ్లవచ్చు. ★ అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. క్యూలైన్లు, స్నానఘాట్‌లు, కేశఖండనశాల ఇలా ప్రతిచోటా తాగునీటి ట్యాంకులు పెట్టారు. కేశఖండనశాల, ఘాట్‌రోడ్లలో మొబైల్ టాయిలెట్లు ఏర్పాట్లు చేశారు.



క్యూలైన్లు సిద్ధం

మద్యం దుకాణాలకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

- ✪ జిల్లాలో 123 దుకాణాలకు టెండర్లు ఆహ్వానం
- ✪ 9వ తేదీ సాయంత్రం వరకు స్వీకరణ
- ✪ 11న లాటరీ విధానంలో దుకాణాల కేటాయింపు



నోటిఫికేషన్ విడుదల చేస్తున్న ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరావు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: నూతన మద్యం పాలసీ అమల్లో భాగంగా ఎక్సైజ్ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం జిల్లాలో ఏర్పాటు కానున్న 123 మద్యం దుకాణాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు నోటిఫికేషన్ విడుదల చేశారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో మొత్తం 236 దుకాణాలు ఏర్పాటు కానున్నాయి. రెండేళ్ల కాలవ్యవధితో కృష్ణా జిల్లాలో 123 దుకాణాలను నోటిఫై చేశారు. ఈ నెల 9వ తేదీ వరకూ టెండరు దరఖాస్తులను స్వీకరిస్తారు. కలెక్టర్ కార్యాలయంలో 11వ తేదీ ఉదయం లాటరీ ద్వారా దుకాణాలను కేటాయిస్తారు.

టెండర్ల దాఖలుకు మూడు విధానాలు

మద్య దుకాణం కోసం టెండరు దాఖలు చేయాలనుకునే వారు మూడు విధానాల్లో ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రిడ్ విధానాల్లో టెండరు దరఖాస్తులు సమర్పించవచ్చు. ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు రుసుము రూ.2.00 లక్షలు డెబిట్, క్రెడిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించి సంబంధిత రశీదులు సమర్పించాలి. హైబ్రిడ్ మోడ్‌లో దరఖాస్తు రుసుమును సీఎంఎఫ్‌సీ ద్వారా చెల్లించాలి. ఆఫ్‌లైన్ అనుసరించే వారు దరఖాస్తు రుసుము ఏదైనా షెడ్యూల్ బ్యాంక్ డీడీ రూపంలో ఇవ్వాలి.

యూనిట్ ప్రామాణికంగా దుకాణాలు

గతంలో మాదిరి మద్యం దుకాణాలు పెట్టే ప్రాంతాలను నిర్ధారించకుండా ప్రస్తుతం మండలం, నగర పంచాయతీ, పురపాలక సంఘం, మున్సిపల్ కార్పొరేషన్‌లను యూనిట్‌గా తీసుకుని దుకాణాలను ఏర్పాటు చేస్తారు. పూర్వం దుకాణం దక్కించుకున్న వారు ఎక్సైజ్‌శాఖ ముందుగా నోటిఫై చేసిన ప్రాంతంలోనే వ్యాపారం చేసుకోవాలి. తాజా విధానంలో దుకాణం దక్కించుకున్న వారు సదరు యూనిట్ పరిధిలో తనకు ఇష్టం వచ్చిన ప్రాంతంలో దుకాణం ఏర్పాటు చేసుకోవచ్చు.

జనాభా ప్రాతిపదికన లైసెన్స్ ఫీజులు

దుకాణాల లైసెన్స్ ఫీజులను జనాభా ప్రాతిపదికన స్లాబ్‌లుగా నిర్ధారించారు. 50 వేల జనాభా పైగా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల వరకూ జనాభా ఉంటే రూ. 65 లక్షలు, 5 లక్షల జనాభా పైబడి ఉంటే రూ.85 లక్షలను లైసెన్స్ ఫీజుగా నిర్ధారించారు. జిల్లాకు సంబంధించి రూ.55 లక్షల లైసెన్స్ ఫీజు పరిధిలో 15, రూ.65 లక్షల లైసెన్స్ ఫీజు పరిధిలో 108 దుకాణాలున్నాయి. రూ.85 లక్షలకు సంబంధించినవి లేవు. అత్యధికంగా గన్నవరం, బాపులపాడు మండల యూనిట్‌లో 9 చొప్పున దుకాణాలు ఉండగా, అత్యల్పంగా గూడూరు, అవనిగడ్డ, గుడివాడ, పెదపారుపూడి మండల యూనిట్‌ల్లో రెండు దుకాణాల చొప్పున ఉన్నాయి. ✶ దుకాణాల వారీ వచ్చిన దరఖాస్తుల నుంచి ఈ నెల 11 కలెక్టరేట్‌లో లాటరీ ద్వారా అర్హులను ఎంపిక చేస్తారు. దుకాణం దక్కించుకున్న వారు అదే రోజు లైసెన్స్ ఫీజులో ఆరో వంతు చెల్లించడంతో పాటు ఇతర గ్యారెంటీలు సమర్పించాలి. అన్నీ సవ్యంగా ఉంటే 12 నుంచే విక్రయాలు ప్రారంభించుకోవచ్చు.

స్వచ్ఛతే సేవలో భాగస్వాములవుదాం


సైక్లోథాన్‌లో మంత్రి రవీంద్ర, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. రోడ్ రవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన మంగళవారం మాచవరం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో మంత్రితో పాటు ఎంపీ వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రధాని మోదీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేక అవగాహన కల్పించడం ద్వారా అభినందనీయమన్నారు. దాదాపు 30 ఏళ్ల క్రితమే చంద్రబాబు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం పేరుతో సర్వావరణ పరిరక్షణలో సెమినార్లు తీసుకువచ్చారన్నారు. రహదారుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల సరిహద్దు ప్రాంతంలో మొక్కలు నాటి సుందరీకరణ పనులు చేపట్టడాన్ని అభినందించారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ కేంద్రం ప్రారంభించిన స్వచ్ఛతే సేవా కార్యక్రమం ప్రజల ఆలోచనా విధానంలో మార్పులు తీసుకువస్తోందన్నారు. జాతీయ రహదారి నుంచి పోర్టు అనుసంధాన రహదారి, ఆక్రోబీలను త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను సూచించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు. అనంతరం సైక్లోథాన్ ర్యాలీ ప్రారంభించి కొద్ది దూరం సైకిల్‌పై ప్రయాణించారు. ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన తదితర పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రహదారుల మంత్రిత్వశాఖ సీఈ రాకేష్‌కుమార్, ఇతర అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.


మచిలీపట్టణాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతాం


కలెక్టర్, ఎస్పీలతో కలిసి పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం(కోనేరు సెంటరు): మచిలీపట్టణాన్ని మహానగరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. నగరంలోని 28వ డివిజన్‌లో కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధరరావుతో కలిసి పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చకుండా రూ.250 పెంపుతో నాలుగేళ్ల పాటు లబ్ధిదారులను మోసపుచ్చిందన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీకి అనుగుణంగా అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీనే చెప్పిన విధంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా నగదు అందజేస్తున్నారన్నారు. త్వరలోనే సూపర్‌సిక్స్ పథకాలన్నీ అమల్లోకి వస్తాయన్నారు. పింఛన్లు పంపిణీ చేసేందుకు సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు చేస్తున్న కృషిని అభినందించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ బాబాప్రసాద్, డివిజన్ ఇన్‌ఛార్జ్ ఆరిఫ్, కూటమి నాయకులు, కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు. ★ నగరంలోని సుకర్లాబాద్‌లో ఆర్టీసీ ఛైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు పింఛన్లు పంపిణీ చేశారు. డివిజన్ ఇన్‌ఛార్జ్ కోస్నా మురళీకృష్ణ, నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన.. ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం మచిలీపట్నంలో స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లను మంత్రి రవీంద్ర, కలెక్టర్, ఎస్పీలతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఆర్టీసీ ఛైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణరావు, జనసేన ఇన్‌ఛార్జ్ బండి రామకృష్ణ, ఇతర కూటమి నాయకులతో కలిసి ఏర్పాట్లను సమీక్షించారు.

త్వరలో మచిలీపట్నం-రేపల్లె రైల్వే లైన్ నిర్మాణం


ప్రతిపాదిత రైల్వేలైన్ మ్యాప్ చూపిస్తున్న ఎంపీ బాలశౌరి

మచిలీపట్నం(కోనేరు సెంటరు), న్యూస్‌టుడే: జిల్లా ప్రజల చిరకాల వాంఛగా ఉన్న మచిలీపట్నం-రేపల్లె రైల్వే నిర్మాణానికి ముందడుగులు పడుతున్నాయని ఎంపీ వల్లభనేని బాలశౌరి స్పష్టం చేశారు. రహదారులు, భవనాల శాఖ అతిథి గృహంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బందరు పోర్టుతో పాటు, రేపల్లె రైల్వే నిర్మాణం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ తాను ఎంపీగా ఉన్న సమయంలోనే పోర్టు పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఎన్నికల సందర్భంగా నూతన రైల్వే లైన్ కోసం ఇచ్చిన హామీ మేరకు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినివైష్ణవ్‌ను పలుమార్లు కలిసి ప్రాజెక్టు గురించి చర్చించి ఒప్పించామన్నారు. తొలుత మచిలీపట్నం నుంచి రేపల్లె వరకు లైన్ ఏర్పాటు చేయాలని భావించినా మచిలీపట్నం నుంచి చల్లపల్లి, భట్టిప్రోలు, నిడుబ్రోలు మీదుగా బాపట్ల వరకు పొడిగించాలని మంత్రికి విజ్ఞప్తి చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. నర్సాపురం నుంచి మచిలీపట్నంకు రైల్వే లైన్ నిర్మాణానికి ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయని, బాపట్ల వరకు మరో లైన్ ఏర్పాటు చేసే సముద్రతీరంలో కోస్టల్ రైల్వే లైన్ ఏర్పాటు చేసినట్టవుతుందన్నారు. ఈ లైన్ ప్రయాణికులకే కాకుండా సరకు రవాణాకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. బాపట్ల వరకూ ఏర్పాటు చేసే రైల్వే లైన్ హౌరా-చెన్నై ట్రంక్ లైన్‌కు అనుసంధానం అవుతుందని, ఫలితంగా అంతర్గత రద్దీగా ఉండే విజయవాడ రైల్వే జంక్షన్‌పై భారం తగ్గుతుందన్నారు. నూతన లైన్ కోసం ముందుగా సర్వే చేసి డీపీఆర్ సిద్ధం చేయాలని చెబుతూ ఇవి వేగవంతంగా పూర్తి చేసేలా తగు కృషి చేస్తానని చెప్పారు. సమావేశంలో జనసేన నాయకులు బండి రామకృష్ణ, మాదివాడ రాము, గల్లా తిమోతి, చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన విజయవంతం చేయాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం మచిలీపట్నంలో పర్యటిస్తున్న దృష్ట్యా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. ఎస్పీ గంగాధరరావు, జేసీ గీతాంజలిశర్మతో కలిసి మంగళవారం ఈ ఏర్పాట్లపై జిల్లా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి తగు సూచనలు చేశారు. సీఎం పర్యటించే ప్రతి ప్రదేశం వద్ద ఒక అధికారిని బాధ్యులుగా నియమించాలని సూచించారు. వేదిక వద్ద ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. బందోబస్తు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు.

గుడివాడ అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం


మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ (గ్రామీణం, న్యూస్‌టుడే: గుడివాడను సుందరవనం నందనవనంగా తీర్చిదిద్దడానికి స్వచ్ఛంద సంస్థలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. ప్రపంచ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ గురు రాజు ప్రభుత్వ హోమియో వైద్య కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే రాము మంగళవారం ప్రారంభించారు. అనంతరం కళాశాల ఆవరణలో రాము మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత భావనను ప్రజల్లో తీసుకొచ్చిన చంద్రబాబునాయుడు ఆదర్శంగా తీసుకుని పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పడానికి అన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. మొక్కలు నాటడమే కాదు..వాటి సంరక్షణ బాధ్యత కూడా మనమే తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తమకు క్రీడా కిట్లు సమకూర్చాలని హోమియో కళాశాల వైద్య విద్యార్థులు రామును కోరగా ఆయన తప్పనిసరిగా అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్, తెదేపా నేతలు పెద్ది శ్రీకాంత్, చేవూరు జగన్‌మోహన్‌రావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ సుజాత, లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి అధ్యక్షుడు నల్లూరి శేషగిరిరావు, కార్యదర్శి అన్నే నవీన్, క్లబ్ జిల్లా ప్రతినిధులు డాక్టర్ మన్నెం భవానీశంకర్, రామధేని వేణుబాబు, సనకా సుబ్బారావు, ఆర్.మురళీధరరావు తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో నున్న విద్యార్థి మృతి


దివ్య (పాతచిత్రం)

విజయవాడ రూరల్(నున్న), న్యూస్‌టుడే : విజయవాడ రూరల్ మండలం నున్న ప్రాంతానికి చెందిన అవుతు దివ్య(22) అనే యువతి అమెరికాలోని అట్లాంటాలో గుండెపోటుతో మృతి చెందారు. దివ్య కేఎల్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఎంఎస్ చదివేందుకు గతేడాది అమెరికా వెళ్లారు. దివ్య తండ్రి అవుతు సురేంద్రరెడ్డి రైతు. సమాచారం తెలుసుకున్న స్థానిక తెదేపా నాయకులు గన్నవరం నియోజకవర్గం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకు సమాచారం అందించారు. దివ్య మృతదేహాన్ని భారత్‌కు తీసుకురావడానికి సహకరించాలని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా)ని సంప్రదించారు. ఇందుకు అయ్యే ఖర్చులను ఎమ్మెల్యే కంపెనీ భరించేందుకు ముందుకొచ్చింది. అవసరమైన పోలీసు విచారణను పూర్తి చేసిన తర్వాత మృతదేహం శుక్రవారం లేదా శనివారం నాటికి నున్న చేరుకునే అవకాశం ఉంది.

37 చేనేత సంఘాలకు ఎన్నికలు

పెడన (గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో 37 చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని అధికారులు గుర్తించారు. జిల్లాలో 54 చేనేత సంఘాలు ఉన్నా వీటిలో 37 మాత్రమే క్రియాశీలంగా పని చేస్తున్నట్లు గుర్తించారు. వీటిలో 34 సంఘాలకు సంబంధించిన సభ్యుల సమాచారం, ఉత్పత్తి తదితర వివరాల్ని చేనేత జౌళి శాఖ కమిషనర్ కార్యాలయానికి పంపారు. మరో మూడు సంఘాల సమాచారాన్ని అధికారులు సేకరిస్తున్నారు. ఈ సంఘాల్లో ఎన్నింటికి ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఎన్ని ఎక్జిట్‌గా అయ్యే అవకాశం ఉందన్న ప్రాథమిక సమాచారాన్ని అధికారులు సేకరించి నివేదిక పంపారు. 54 సంఘాల్లో 5380 మంది కార్మికులు ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమగ్ర సమాచారం పంపినట్లు చేనేత జౌళి శాఖ డీవో కె.సూరిబాబు తెలిపారు. పాలక వర్గాలు ఏర్పాటైన తరువాత గత కొన్నేళ్లుగా సంఘాలకు రావాల్సిన బకాయిలు రాయితీలు విడుదలయ్యే అవకాశం ఉందని తెలిపారు.

4వ తేదీన ఉద్యోగ మేళా

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (నాక్) జిల్లా ఉపాధి కల్పన శాఖల సంయుక్త నిర్వహణలో అక్టోబరు 4వ తేదీన ఉయ్యూరులోని నాక్ కేంద్రంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.విక్టర్‌బాబు తెలిపారు. వరుణ్ మోటార్స్, టెక్నో టాస్క్, బిజినెస్ సొల్యూషన్స్, సుదర్ ఇంటర్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొని ఉద్యోగాలకు ఎంపిక నిర్వహిస్తాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ చదివిన 18 నుంచి 35 ఏళ్ల వారు అర్హులన్నారు. రూ.12 వేల నుంచి రూ.25 వేల వరకు జీతం ఉంటుందని చెప్పారు. ఆసక్తి గల యువత 79813 68429 ఫోను నంబరును సంప్రదించాలని కోరారు.

అంధ విశ్వాసాల నిర్మూలన చట్టం చేయాలి

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: అంధ విశ్వాసాల నిర్మూలనకు ప్రభుత్వాలు చట్టాలు చేయాలని ఏపీ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం ఆయన హేతువాదులు, నాస్తికులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతబడి, బాణామతి, క్షుద్రపూజలు, నరబలులు అధికం అవుతున్న ఈ తరుణంలో మహారాష్ట్ర, కర్ణాటకలలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా మూఢ నమ్మకాల నిర్మూలనకు చట్టం చేయాలన్నారు. ఒకవైపు దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందుతుండగా.. మరోవైపు జ్యోతిష్యం, వాస్తు, రంగురాళ్లు, రుద్రాక్షల ప్రభావం పెరుగుతుండడం దారుణమన్నారు. విజ్ఞానాన్ని పంచాల్సిన విశ్వవిద్యాలయాలలో భూత వైద్యాన్ని, వాస్తు శాస్త్రాన్ని, జ్యోతిష్యాలను బోధించడం బాధాకరమన్నారు. లౌకికవాదాన్ని అమలు చేస్తానని ప్రమాణం చేసిన మన పాలకులు ఆవిషయాన్ని మరచిపోవడం దారుణం అన్నారు. కార్యక్రమంలో కొదమల గంగాధర్, లంకా సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తవ్వకాలు తక్షణం నిలిపేయండి

స్పందనకు వందనం


తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : మల్లవల్లిలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న అక్రమ తవ్వకాలను తక్షణం నిలిపివేయాలని తహసీల్దార్ వి.నాగభూషణం ఆదేశించారు. 'మల్లవల్లిలో మొదలెట్టారు' అనే శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి కలెక్టర్ డీకే బాలాజీ స్పందించారు. వెంటనే క్షేత్ర పరిశీలన చేసి, తవ్వకాలు ఆపేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. దీంతో మండల సర్వేయర్ ఫణికుమార్, వీఆర్వో సాయిరెడ్డితో కలిసి తవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. ఎంత మేర తవ్వకాలు జరిగాయి, నిజంగా సున్నపురాయి నిల్వలు ఉన్నాయా? వీటిని ఎక్కడకు తరలించారనేది పరిశీలించారు. తవ్వకాలు జరిపిన మాట వాస్తవమేనని, కానీ సున్నపు రాయి కాదని, కేవలం తెల్ల బండరాయి మాత్రమేనని రైతు మండాడ వెంకట సుబ్బారావు తెలిపారు. కేవలం భూమిని చదును మాత్రమే చేస్తున్నామంటూ లిఖిత పూర్వకంగా వివరించారు. సున్నపురాయి ఏలూరు జిల్లా మీర్జాపురంలో ఓ పరిశ్రమకు తరలి వెళ్లిందనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో సదరు పరిశ్రమ నిర్వాహకుల వద్ద లిఖిత పూర్వకంగా వాంగ్మూలం తీసుకున్నారు. తాము ఎలాంటి ఖనిజాన్ని మల్లవల్లి క్వారీ నుంచి తీసుకురాలేదని వారు పేర్కొన్నట్లు సమాచారం. దీంతో ఎక్కడి పనులు అక్కడే నిలిపేయాలని, ఎలాంటి తవ్వకాలు జరపరాదని తహసీల్దార్ ఆదేశించారు.

నేటి నుంచి బాస్కెట్‌బాల్ పోటీలు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: శ్రీవిశ్వశాంతి విద్యా సంస్థ సీనియర్ సెకండరీ స్కూల్ ఆధ్వర్యంలో 2వ తేదీ నుంచి 6 వరకు సీబీఎస్‌సీ క్లస్టర్-7 బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు జరుగుతాయని ఆ ఛైర్మన్ మాదల సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 200 పాఠశాలల టీమ్స్ తరపున సుమారు రెండు వేల మంది క్రీడాకారులు హాజరవుతారన్నారు. ముఖ్యఅతిథిగా ఇండియన్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ పూర్వ కార్యదర్శి, సి.బి.ఎస్.సి స్పోర్ట్స్ బోర్డు మాజీ డైరెక్టరు డాక్టర్ సీహెచ్ పున్నయ్య చౌదరి హాజరవుతారన్నారు.

క్వారీలో ఉద్రిక్తత


ఇసుక నింపుకొని వస్తున్న ట్రాక్టర్లు


ట్రాక్టర్లు బయటకు రాకుండా అడ్డుగా పెట్టిన కారు, ద్విచక్రవాహనాలు

చోడవరం (పెనమలూరు), న్యూస్‌టుడే: మండలంలోని చోడవరం ఇసుక క్వారీలో మంగళవారం ఉద్రిక్తత నెలకొంది. ఇసుక అక్రమ రవాణాపై రెండు వర్గాలు కయ్యానికి కాలు దువ్వడంతో దుమారేగింది. ఇటీవల కృష్ణా నదికి వచ్చిన వరదలు తగ్గిపోవడంతో ఇసుక రవాణా చేసే ముఠాలు తిరిగి రంగంలోకి దిగాయి. సోమవారం క్వారీలోకి వెళ్లే రహదారిని పెనమలూరు పోలీసులు తవ్వేయగా మంగళవారం ఉదయం రవాణాదారులు యంత్రాలను తీసుకువెళ్లి దారిని సరిచేసుకొన్నారు. అవే యంత్రాలతో ఇసుకను ట్రాక్టర్లలోకి నింపుకొని తరలిస్తుండడాన్ని గ్రామంలోని మిగతా ట్రాక్టర్ల యజమానులకు కొందరికి తెలియడంతో దాదాపు 15 ట్రాక్టర్ల వరకు క్వారీ వద్ద బారులు తీరాయి. ఈ నేపథ్యంలో క్వారీలో జాతర వాతావరణం ఏర్పడింది. దీనిపై రెండు వర్గాల నడుమ వివాదం రేగింది. ఈలోగా తమ భూమిలోంచి ట్రాక్టర్లను నడవనీయనంటూ ఓ భూ యజమాని ప్రత్యక్షమై కారును క్వారీ రహదారికి అడ్డుగా నిలిపివేయడంతో వివాదం మరింత పెరిగింది. పోలీసులు, రెవెన్యూ అధికారులకు కొందరు ఫిర్యాదులు చేశారు. అనంతరం రెండు వర్గాల మధ్య వివాదం సమసిపోయింది. ఇసుక రవాణాను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సమాచారం.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -116 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 123, 132, 143 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 595 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

ద్విచక్ర వాహనాల దొంగల అరెస్టు


పట్టుబడిన చోరులతో ఎస్సై సందీప్

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలో చోరీలకు పాల్పడుతున్న ద్విచక్ర వాహనాల దొంగలు పోలీసులకు పట్టుబడ్డారు. కొంతకాలంగా ఈ ప్రాంతంలో చోరీకి గురవుతున్న ద్విచక్ర వాహనాల గుర్తింపు కోసం ఎస్పీ, డీఎస్పీ ఆదేశాల మేరకు.. కంకిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. సోమవారం ఈడుపుగల్లు గ్రామ శివారుల్లో అనుమానితులైన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా చోరీల గుట్టు బయటపడింది. వీరంతా ఉప్పులూరుకు చెందిన చింతపల్లి సాయికిరణ్, చిట్టి కల్యాణం, దేవరపల్లి సందీప్, విజయవాడ గిరిపురం గ్రామానికి చెందిన వక్కలగడ్డ రాజేష్‌లుగా గుర్తించారు. నిందితుల నుంచి ఐదు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని గత నెలలో ఈడుపుగల్లు గ్రామ పరిధిలోని ఓబడ్డీ కొట్టులో చోరీ చేసిన రూ.4 వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సర్పంచి బంధువుల ఆగడాలపై ఆందోళన

గన్నవరం గ్రామీణం: గత ఐదేళ్లు వైకాపాకు అంటకాగి రెచ్చిపోయిన గన్నవరం మండలం ముస్తాబాద సర్పంచి వేము రాధాకృష్ణ బంధువుల ఆగడాలు రోజురోజుకు మరింత ఎక్కువయ్యాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వాహకుల నుంచి రూ.లక్షలు డిమాండ్ చేసిన సర్పంచి కుమారుడు వేము విజయ్.. ఇవ్వలేదని అక్కసుతో పాఠశాల ఆవరణలో తమ స్థలం ఉందంటూ తమ బంధువైన వేము రాజేశ్ అతని సోదరులను ఉసిగొల్పి కరస్పాండెంట్ బి.కల్పనా దేవిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన జరిగి రోజులు గడుస్తున్నా కేసు నమోదు చేయక పోవడంపై బాధితురాలు మంగళవారం ఆందోళన చేపట్టారు. రెవెన్యూ అధికారులు తమ పాఠశాల ఆవరణలో ఇతరులకు ఎటువంటి స్థలం లేదని తేల్చినప్పటికీ దాడికి పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే జిల్లా ఎస్పీ కలగజేసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు. ఇదిలా ఉండగా పంచాయతీ పరిధిలో మట్టి తవ్వకాల అనంతరం ఖాళీగా దర్శనమిస్తున్న ప్రభుత్వ స్థలాల్లో మామిడి మొక్కలు నాటడం.. ప్రైవేట్ పనులకు పంచాయతీలో బిల్లులు చేయిస్తామని చెప్పి రూ.లక్షలు ఇవ్వాలని విజయ్ డిమాండ్ చేసినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

65,463 మిర్చి బస్తాల విక్రయం

గుంటూరు, (మిర్చియార్డు): మిర్చియార్డుకు రైతులు మంగళవారం 63,626 బస్తాలు తరలించారు. గత నిల్వలతో కలిపి 65,463 బస్తాల అమ్మకాలు జరిగాయి. మిర్చి సీజన్ ముగిశాక అన్‌సీజన్‌లో అధికంగా సరకు విక్రయం జరగడం ఇదే ప్రథమం.

ఇంటి స్థలం ఆక్రమించుకుంటున్నారని మనస్తాపం

పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్న మహిళ మృతి

ఏలూరు నేర వార్తలు, న్యూస్‌టుడే: తన ఇంటి స్థలాన్ని కొంత మంది ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మనస్తాపం చెందిన ఓ మహిళ ఒంటిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... దెందులూరు మండలం కొవ్వలికి చెందిన దేవినేని రామ తులసి(53)కి గ్రామంలో 493 గజాల స్థలం ఉంది. గుడివాడ మండలం నాగవరప్పాడుకు చెందిన దొడ్డవరపు కోటేశ్వరరావు, అతని భార్య నిర్మలాకుమారి రామతులసి సంతకాలను ఫోర్జరీ చేసి ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారికి వల్లభనేని సాయికృష్ణ సహకరించారు. ఈ క్రమంలో రామతులసి కోర్టులో కేసు వేశారు. రెండు రోజుల కిందట ఆ స్థలంలోని మోటారు, కొన్ని వస్తువులను కోటేశ్వరరావు దంపతులు తీసుకెళ్లారు. రామతులసి వారిపై దెందులూరు పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. కోటేశ్వరరావు దంపతులు రామతులసి, ఆమె కుమారుడిపై ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో మంగళవారం కోటేశ్వరరావు, నిర్మలాకుమారి వివాదాస్పద స్థలం వద్దకు వచ్చి లోనికి వెళ్లేందుకు యత్నించగా రామతులసి అడ్డుకుంది. వారు దుర్భాషలాడటంతో తీవ్ర మనస్తాపానికి గురైన రామతులసి తన ఇంటి వద్దకు వెళ్లి పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుంది. స్థానికులు మంటలను అదుపు చేసి 108 వాహనంలో ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకురాగా వైద్యులు చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

★ బుద్దాలపాలెం గొల్లగూడెం వద్ద పశువుల మలమూత్రాలు రోడ్డుపై నిల్వ ఉంటూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. చర్యలు తీసుకోగలరు..-**గ్రామస్థుడు, బుద్దాలపాలెం**

✔ పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి, బుద్దాలపాలెం,-న్యూస్‌టుడే, మచిలీపట్నం రూరల్**

సినిమాలు

సినిమా సమాచారం: **రేవతీ:** దేవర, **మినీరేవతి:** సత్యం సుందరం, **సిరికృష్ణ:** దేవర, **సిరివెంకట్:** దేవర, **రామరాజు:** దేవర
మచిలీపట్నం కార్పొరేషన్

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

విద్యార్థులకు చేయూత

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: తన తలిదండ్రుల స్ఫూర్తితో విద్యకు సాయం అందిస్తున్నానని మాజీ ఎడిషనల్ ఎస్పీ శాయన సుశీలరావు అన్నారు. మచిలీపట్నం ఆర్‌కే కళాశాలలో మంగళవారం ఇద్దరు విద్యార్థులకు రూ.10వేలు సాయం అందించారు. సుశీలరావు మాట్లాడుతూ ప్రతి నెల ఇద్దరు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులను ఎంపిక చేసి ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామన్నారు. అమెరికాలోని తన కుమార్తె శాయన సంధ్య తోడ్పాటుతోనే కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రిన్సిపల్ డి.శివరామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ కె.నరసింహారావు, కెమిస్ట్రీ హెచ్‌వోడీ ఏసుపాదం, ఫిజిక్స్ విభాగాధిపతి పి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా నిలుద్దాం

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: వృద్ధులను ఆదరించి అండగా నిలుద్దామంటూ జిల్లా న్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య అన్నారు. నగరంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమంలో వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వృద్ధులకు రక్షణగా అనేక చట్టాలు ఉన్నాయని, వారికి ఉచిత న్యాయసహాయం అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశిష్ట అతిథి బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్‌పాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల త్యాగాలకు వెలకట్టలేమన్నారు. ఆర్టీసీ డిపోమేనేజర్ టి.పెద్దిరాజు, వెలుగు ఫౌండేషన్ అధ్యక్షుడు చందమామ బాబులు మాట్లాడారు. అనంతరం వృద్ధులతో కలిసి కేకు కోసి దుస్తులు, పండ్లు పంపిణీ చేయడంతో పాటు టేబుల్ ఫ్యాన్ అందజేశారు. వైద్యశిబిరంలో వృద్ధులకు పరీక్షలు చేసి మందులు పంపిణీచేశారు. న్యాయవాదులు చీలి ముసలయ్య, అజ్మతున్నీసా, మైత్రీ ఫౌండేషన్ అధ్యక్షుడు కె.వేణుకుమార్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


దుస్తులు, పండ్లు పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య, డిపో మేనేజర్ పెద్దిరాజు తదితరులు

మత్స్యకారుల అభ్యున్నతికి రూ.10.78 కోట్లు

గరిశపూడి(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: అగ్నికుల క్షత్రియుల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేస్తోందని ఎంపీ వల్లభనేని బాలశౌరి, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌లు అన్నారు. మంగళవారం కృత్తివెన్ను మండలం గరిశపూడి పంచాయతీలోని 216 జాతీయ రహదారి పక్కనగల రైతుమిల్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రూ.73 లక్షల విలువ గల ఓఎన్‌జీసీ సీఎస్‌ఆర్ నిధులతో మత్స్యకారులకు మంజూరు చేసిన వలలను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌తో కలిసి పంపిణీ జేశారు. అనంతరం ఎంపీ మత్స్యకారుల కోసం మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలో సుమారు రూ.10.78కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రూ.1.7కోట్ల పెద్దబోట్లు రెండు ఈ ఏడాది పార్లమెంట్ పరిధిలో మత్స్యకారులు ఇస్తామని, కేంద్రం పరిధిలో ఈ బోట్లు రూ.4కోట్లు పైనే ఉంటాయన్నారు. త్వరలో నర్సాపురం నుంచి మాట్లం మీదుగా పెడనకు రైలుమార్గం రాబోతుందని, డీపీఆర్, సర్వే పూర్తయ్యిందని బాలశౌరి అన్నారు. అనంతరం కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూగత వైకాపా ప్రభుత్వ వైఫల్యమే రోడ్ల ఈ దుస్థితికి కారణమని అన్నారు. కూటమి నాయకులు సురేష్, తులసీరావు, మత్స్యశాఖ అధికారులు, ఓఎన్‌జీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


గరిశపూడి: మాట్లాడుతున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తదితరులు

పల్లె ప్రగతిపై చిగురించిన ఆశలు

కూటమి ప్రభుత్వంలో పలుచోట్ల అభివృద్ధి పనులు

మచిలీపట్నం(గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పల్లెల్లో అభివృద్ధి పూడిగా పడకేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చింది. ఇందులో భాగంగా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు ఇచ్చే నిధులను పెంచడంతో పాటు ఆర్థిక సంఘ నిధులను కూడా నేరుగా పంచాయతీల ఖాతాలకే జమ చేసింది. ప్రస్తుతం స్వచ్ఛత నినాదాన్ని అందరూ అందిపుచ్చుకునేలా దిశగా చర్యలు తీసుకోవడంతో పాటు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంపై అడుగులు వేస్తోంది.

కంకటావలో ప్రత్యేక గ్రామసభ

గాంధీ జయంతిని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ఎన్‌ఐఆర్‌డీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించేందుకు కొన్ని గ్రామాలను ఎంపిక చేయగా వాటిలో గూడూరు మండలం కంకటావ ఒకటి. సబ్‌కే యోజన సబ్‌కా వికాస్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసే ఈ సభలో కేంద్ర బృంద ప్రతినిధులతో పాటు పలువురు అధికారులు పాల్గొంటారు. స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ఇప్పటి వరకు గ్రామంలో వచ్చిన మార్పులు, వసతుల కల్పన, సమస్యలపై స్థానికులతో చర్చిస్తారు. అనంతరం స్వచ్ఛత ఆవశ్యకత.. ప్రజల బాధ్యత తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. దీంతో పాటు 75 ఏళ్ల దాటిన వృద్ధులను సన్మానించడం, మొక్కలు నాటడం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి డీఎల్‌పీవో జ్యోతిర్మయి గ్రామానికి వెళ్లి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

ఊరూరా అభివృద్ధి

గ్రామాల్లో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేక, అంతర్గత రహదారులు అభివృద్ధికి నోచుకోక పరిస్థితి అధ్వానంగా తయారయ్యింది. ఈ సమస్యలను గుర్తించిన ప్రభుత్వం ప్రతి గ్రామానికి అభివృద్ధి ప్రణాళిక ఏర్పాటు చేయాలని ఆదేశించింది. బందరు, పెడన నియోజకవర్గాల్లో ఆయా గ్రామాల్లో ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది. ఆర్థిక సంఘ నిధులతో తాగునీరు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ ఇలా వివిధ విభాగాల వారీగా పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఇంటికీ కుళాయి, ఇంటింటికీ మరుగుదొడ్డి ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు.


కంకటావ: రోడ్డు పక్కన పొదలు తొలగిస్తున్న కార్మికులు, పర్యవేక్షిస్తున్న కార్యదర్శులు

ప్రజల్లో హర్షం..



కూటమి ప్రభుత్వం పంచాయతీలపై చొరవ చూపడంతో పాటు నిధులు కూడా విడుదల చేయడంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్ట గలుగుతున్నాం. గతంలో ప్రజల వద్దకు వెళ్లాలంటే వెనుకంజ వేయాల్సి వచ్చేది. ప్రస్తుతం గ్రామంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడంతో ప్రజలు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వైకాపా హయాంలో ఆర్థిక సంఘ నిధులు కూడా మళ్లించడంతో ఏమీ చేయలేకపోయాం.
- తాతా మహాలక్ష్మి, సర్పంచి, నాగేశ్వరరావుపేట, బంటుమిల్లి

పరిశుభ్రతకు ప్రాధాన్యం



గతంలో ఏ పని చేయాలన్నా సర్పంచి, కార్యదర్శులు ఖర్చుల కోసం ఒకరి ముఖం ఒకరు చూసుకోవాల్సి వచ్చేది. ప్రస్తుతం ఆ సమస్యలేదు. ఆర్థిక సంఘ నిధులు జమ అయ్యాయి. ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు చేశాం. ప్రధానంగా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి అవసరమైన పనులు చేయగలుగుతున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఊరిని అభివృద్ధిచేయగలమన్న భరోసా కలిగింది.
- బసవాని మహాలక్ష్మి, సర్పంచి, నిడమర్రు, కృత్తివెన్ను మండలం

తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జులకు సన్మానం

బుద్దాలపాలెం(మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో విజయం సాధించడానికి మచిలీపట్నం నియోజకవర్గంలో తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జుల చేసిన కృషి ఎనలేనిదని జనసేన నేత కొక్కు లక్ష్మణరావు కొనియాడారు. ఇన్‌ఛార్జులు తలారి సోమశేఖర్, లంకే శేషగిరిలను లక్ష్మణరావు మంగళవారం బుద్దాలపాలెంలోని స్వగృహంలో సన్మానించారు. తెదేపా నాయకులు కాగిత శ్రీరామ్, కొక్కు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P. No. 4/2017 in O.S. No: 49/2014
Between:
M.నగేష్‌కుమార్ ...... D.Hr.
మరియు
N.రామమోహనరావు .... J.Dr.
పై నంబరు E.P.లో J.Dr. చెల్లించవలసిన డిక్రీ బాకీ మరియు వగైరాల వసూలు నిమిత్తం కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ది. 21-10-2024న ఉదయం గం॥ 10.30 ని॥ల నుండి పైన తెలిపిన కోర్టు వారి యెదుట J.Dr. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్న E.P. షెడ్యూలు దాఖలా యీ దిగువ ఆస్తిని వేలం వేయబడును. కావున కావలసిన వారు పాటలో పాల్గొని పాడుకోవచ్చును.
షెడ్యూలు: కృష్ణా జిల్లా మచిలీపట్నం స॥రి॥ వారి యిలాకా మచిలీపట్నం టౌన్, గొడుగుపేట, డోర్ నెం. 7/372లోని చ॥గ॥ 250ల నందు గల R.C.C. రూఫ్డ్ బిల్డింగ్‌నకు **హద్దులు: తూర్పు:** సర్కార్ స్ట్రీట్, గవర్నమెంటు స్థలం, **దక్షిణం:** సర్వా పాపయ్య స్థలం, **పడమర:** చిట్టా వెంకటలక్ష్మమ్మ స్థలం, **ఉత్తరం:** గవర్నమెంటు పాసేజ్
D.Hr. విలువ: Rs. 30,00,000/-
అమీనా విలువ: Rs. 76,00,000/-
రిజిస్ట్రారు విలువ: Rs. 96,06,000/-
కొనకళ్ళ రాధాకృష్ణ
✆ 98483 73426
D.Hr. తరపున అడ్వకేట్, మచిలీపట్నం

స్వప్రయోజనానికి పంచాయతీ చెరువు

పెడన, న్యూస్‌టుడే: మండలంలోని ఎస్‌వీపల్లి పంచాయతీ దిరిశివెల్లి గ్రామంలో ఉన్న ఎకరంన్నర పంచాయతీ చెరువును ఆ గ్రామ మహిళా సర్పంచి భర్త తమ సొంత అవసరాలకు ఉపయోగించుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. వేలం నిర్వహించకుండా అందులో తమ ప్రయోజనాల కోసం రొయ్యల సాగు చేపట్టారని తెలిపారు. తక్షణం వేలాన్ని నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ ఎం.జయరాం వివరణనిస్తూ..దీనిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ❖ బల్లిపర్రు పంచాయతీ తాగునీటి చెరువులో మత్స్యసాగు చేపట్టడాన్ని గ్రామస్థులు నిరసించారు. ఉప సర్పంచి ఈ సాగు చేపట్టారని ఫలితంగా తాగునీరు దుర్గంధం వస్తోందన్నారు. తక్షణం మత్స్యసాగును నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఈవోపీఆర్డీ స్పందిస్తూ.. మంచి నీటి చెరువులో మత్స్యసాగు చేపట్టకూడదని దీనిపై కూడా విచారణ నిర్వహిస్తామన్నారు.


దిరిశివెల్లిలోని చెరువు

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: బీఎస్ఎన్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు నగరంలోని బుట్టాయిపేట టెలిఫోన్ ఎక్స్ఛేంజి నుంచి కోనేరు సెంటరు వరకు ర్యాలీ నిర్వహించారు. ఏజీఎం శ్రీనివాసరావు శాఖాపరంగా అందిస్తున్న సేవలు, ఫైబర్‌నెట్ సర్వీసులు, అందుబాటులోకి వస్తున్న 5జీ సేవలు తదితరాలపై అవగాహన కల్పించారు. సంస్థ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.


బీఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ప్రదర్శన

సేవలు అభినందనీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: రక్తదాతలు.. ప్రాణదాతలు అని యూనియన్ బ్యాంకు రీజనల్ అధికారి కె.వెంకట్రావు అన్నారు. జాతీయ రక్తదాన దినోత్సవం, విజిలెన్స్ అవేర్‌నెస్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నగరంలోని యూనియన్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయంలో రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. డిప్యూటీ రీజనల్ అధికారి రామలింగారెడ్డి, బ్యాంకు విజిలెన్స్ చీఫ్ మేనేజర్ వెంకటరాజు, అధికారులు తాతాజీ, రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి భవిరి శంకరనాథ్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న అధికారులు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు

భాజపాలో చేరిక

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: మచిలీపట్నం 43వ డివిజన్‌లో భాజపా సీనియర్ నాయకుడు వెన్న దుర్గ ఆధ్వర్యంలో 50 మంది భాజపా తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పంతం వెంకట గజేంద్రరావు సోమవారం రాత్రి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల రాము, చలమలశెట్టి రామకృష్ణ, తోట రంగనాథ్, కొల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

సహాయకురాలి పోస్టులకు దరఖాస్తులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : ఐసీడీఎస్ బంటుమిల్లి ప్రాజెక్ట్ పరిధిలోని వివిధ 7 అంగన్‌వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు సీడీపీవో సముద్ర వేణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. బంటుమిల్లి మండలం పెందుర్రు2(ఓసీ), కంచడం 1(ఓసీ), కృత్తివెన్ను మండలం పెన్నమదిబ్బ(బీసీ-ఏ), ఉప్పులూరు(ఓసీ), పెడన రూరల్ కొంగనచర్ల(బీసీ-బి), పెడన మునిసిపాలిటీ పరిధిలో పైడమ్మ టెంపుల్ 1వ వార్డు(ఓసీ), తోటమూల హెచ్‌సీ 9వ వార్డు(బీసీ-బి) అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ ఖాళీలు భర్తీ చేయనున్నట్టు తెలిపారు. 10వ తేదీ సాయంత్రం లోపు బంటుమిల్లి ఐసీడీఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని చెప్పారు. మరిన్ని వివరాలకు ఆ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

9న చిత్రలేఖన పోటీలు

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మచిలీపట్నం ఆర్టు అకాడమీ ఆధ్వర్యంలో దసరాను పురస్కరించుకుని ఈ నెల 9న ఉదయం 10 గంటలకు జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్టు అకాడమీ వ్యవస్థాపకులు బీఎస్వీ రమేష్ తెలిపారు. కలెక్టరేట్ సమీపంలోని ఏపీటీఎఫ్ భవనంలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. 8వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు పోటీల్లో పాల్గొన వచ్చని పేర్కొన్నారు. సర్వస్వతి దేవీ బొమ్మ గీయాల్సి ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ 96180 22622 నంబరులో సంప్రదించాలని పేర్కొన్నారు.

లడ్డూ కల్తీ బాధ్యులను శిక్షించాలి

బుద్దాలపాలెం(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి తలారి సోమశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం బుద్దాలపాలెం ఆంజనేయస్వామి ఆలయంలో శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు. తెదేపా నాయకుడు లంకే శేషగిరి, తెదేపా నాయకులు కొక్కు రామాంజనేయులు, కాగిత శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

వెలుగు ఏసీగా రవి బాబు

పెడన, న్యూస్‌టుడే: వెలుగు పెడన ఏరియా కో-ఆర్డినేటర్(ఏసీ)గా జి.రవిబాబు బాధ్యతలను చేపట్టారు. అవనిగడ్డలో ఏసీగా చేస్తున్న రవిబాబు పెడనకు బదిలీపై వచ్చారు. గతంలో ఆయన పెడనలో ఏసీగా పనిచేశారు. ఇక్కడి ఏసీ పల్లెం కనకారావు గుడివాడకు వెళ్లారు. ఏసీ రవిబాబు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను పెడనలోని ఆయన కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.

విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలి

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు నినాదంతో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ సంఘాలు మంగళవారం కోనేరు సెంటర్‌లో రిలే నిరాహారదీక్ష చేపట్టాయి. దీక్షను మచిలీపట్నం డివిజన్ సీపీఎం కార్యదర్శి బి.సుబ్రహ్మణ్యం, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల ప్రారంభించారు. విద్యార్థి సంఘం నేతలు మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటు వ్యక్తులకు అమ్మేందుకు ప్రయత్నం చేస్తోందని, కర్మాగారంలో పని చేసే 4వేల మంది కార్మికులను విధుల నుంచి తొలగించిందన్నారు. ఉక్కు పరిశ్రమను సెయిల్‌లో విలీనం చేసి ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రేమ్, సమరం, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సాదిక్‌బాబు, నాయకులు కార్తీక్, నాని పాల్గొన్నారు.


దీక్ష చేస్తున్న విద్యార్థి సంఘం నేతలు


గరిశపూడి: పింఛను అందజేస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్


బుద్దాలపాలెం: పక్షవాత బాధితురాలికి నగదు అందిస్తున్న తెదేపా నేతలు, ఎంపీడీవో


కానూరులో పంపిణీ చేస్తున్న గోపు సత్యనారాయణ

హామీలన్నీ నెరవేరుస్తాం


బంటుమిల్లిలో..


పెడన: 13వ వార్డులో ..


ఎడన: కొంగంచెర్లలో..

గరిశపూడి(కృత్తివెన్ను), న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లని ఎంపీ వల్లభనేని బాలశౌరి అన్నారు. మంగళవారం కృత్తివెన్ను మండలం గరిశపూడి పంచాయతీలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో కలిసి ఆయన పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు.

పెడన, న్యూస్‌టుడే: సామాజిక పింఛన్లను అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ అందజేస్తామని మున్సిపల్ కమిషనర్ ఎం.గోపాలరావు అన్నారు. మంగళవారం ఉదయం 4.30 గంటలకు ఉద్యోగులు ప్రారంభించి 8 గంటలకు దాదాపు పూర్తిచేశారు. మొత్తం 5694 పింఛన్లు ఉండగా.. 5585 మందికి (97.93శాతం) పంపిణీ పూర్తయిందని కమిషనర్ చెప్పారు.

బంటుమిల్లి: మండల వ్యాప్తంగా సుమారు 6200 ఫించన్లు ఉండగా మొదటి రోజు సాయంత్రం నాటికి 94 శాతం పంపిణీ చేసినట్టు అధికారులు తెలిపారు.

మచిలీపట్నంరూరల్: బుద్దాలపాలెం మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జిలు తలారి సోమశేఖర్, లంకే శేషగిరిలు ఎంపీడీవో బాలకృష్ణారెడ్డితో కలిసి పాల్గొన్నారు. కానూరులో జరిగిన పంపిణీలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ, వంకా కాశీ, చిటికినేటి అయ్యప్ప, పీత రాము, దివి మహేష్, గోపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతే సేవ

గూడూరు, న్యూస్‌టుడే: మల్లవోలులో జడ్పీ ఉన్నత పాఠశాల, విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. హ్యూమన్‌రైట్స్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి గోవాడ ప్రశాంతి, హెచ్ఎం టి.అరుణ, ఉపాధ్యాయులు టి.ఉదయ్, ఎన్.అరుణ, సుబ్రహ్మణ్యం శైలజ, పద్మజ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.



ప్రదర్శనలో ఉపాధ్యాయులు, విద్యార్థులు


కాలేఖాన్‌పేట నగరపాలకసంస్థ పాఠశాలలో మొక్కనాటుతున్న న్యాయమూర్తి కేవీఆర్ కృష్ణయ్య

స్వచ్ఛత నినాదం.. అందరి విధానం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: స్వచ్ఛత నినాదం.. అందరి విధానం కావాలని అని జిల్లా జడ్జి అరుణసారిక పిలుపునిచ్చారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా కోర్టులో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఆమెతో పాటు పలువురు న్యాయమూర్తులు పాల్గొన్నారు. కాలేఖాన్‌పేట నగరపాలకసంస్థ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాన్యాయసేవాధికారసంస్థ కార్యదర్శి కేవీఆర్ కృష్ణయ్య ప్రసంగించారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు శుభ్రం చేశారు. ప్రోగ్రాం అధికారులు స్వరూప, రవి, శేషారెడ్డి తదితరులు పర్యవేక్షించారు. రిలయన్స్ ఉద్యోగులు ర్యాలీ, పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.


జిల్లా కోర్టులో పరిసరాలు శుభ్రం చేస్తున్న జడ్జి అరుణసారిక, న్యాయమూర్తులు



ర్యాలీ నిర్వహిస్తున్న రిలయన్స్ ఉద్యోగులు

స్త్రీని గౌరవించడం అందరి బాధ్యత

బంటుమిల్లి: స్త్రీలపై గౌరవభావం కలిగి ఉండాలని స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అన్నారు. మంగళవారం పాఠశాలలో కిషోర్ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. హైదరాబాద్‌కు చెందిన మెమొరీ మాథ్స్ ఆకాడమి 5వ తరగతి వరకు నిర్వహించిన అబాకస్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శోభ, హెచ్ఎం శ్రీనివాసరావు, పాల్గొన్నారు.


బంటుమిల్లి: అమ్మవార్ల అవతారాల్లో విద్యార్థుల ప్రదర్శన


పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

అంగన్‌వాడీ సహాయక పోస్టులకు దరఖాస్తులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : గన్నవరం, బాపులపాడు మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీవో పి.వెంకటలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముస్తాబాద-2(ఎస్సీ), వీఎన్‌పురం కాలనీ(ఓసీ), మర్లపాలెం(ఓసీ), దుర్గాపురం(బీసీ-ఏ), తెంపల్లి-1(బీసీ-డి), వీరపనేనిగూడెం-4(ఓసీ), కేసరపల్లి-3(ఎస్సీ), బాపులపాడు-5(బీసీ-డి), పెరికీడు-1(ఎస్సీ) పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. పదిపాసైన 21-35 ఏళ్ల లోపు స్థానిక వివాహిత అర్హులన్నారు. గన్నవరం ఐసీడీఎస్ కార్యాలయంలో ఈ నెల 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్హత, కుల, నివాస ధ్రువీకరణ, ఆధార్, రేషన్ కార్డుతో దరఖాస్తును అందజేయాలని సూచించారు.


వెలవెలబోతున్న గాంధీ విగ్రహం


ఉద్యానవనంలో దట్టంగా పిచ్చిమొక్కలు

మహాత్మా.. మన్నించు!

కంకిపాడు, న్యూస్‌టుడే

ఒకప్పుడు పచ్చదనం, వసతులతో కళకళలాడిన కంకిపాడు గాంధీ పార్క్ ప్రస్తుతం వెలవెలబోతోంది. బస్టాండ్ పక్కనే రూ.కోట్ల విలువైన విశాలమైన స్థలంలో పాముల పుట్టలు, పిచ్చి మొక్కలు, ముళ్ల పొదల్లతో చిట్టడవిలా తయారైంది. గాంధీ విగ్రహం, కట్టడంపై వేసిన రంగులు వెలిసిపోయాయి. జాతీయ పండగలు, గాంధీ జయంతి, వర్ధంతి రోజున మాత్రం కొంత మేర శుభ్రం చేసి మిగత రోజులుల్లో వదిలేయడంగా పరిపాటిగా మారింది. స్వచ్ఛంద సేవా సంఘాలు, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పలుమార్లు ప్రాంగణంలో మొక్కలు నాటారు అయితే వీటి సంరక్షణ బాధ్యత చేపట్టకపోవడంతో అవన్నీ ఎండిపోయాయి. పూర్వ వైభవం కోసం గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు.

కొండెక్కిన ధరలు

కూరగాయల దిగుబడిపై వరద ప్రభావం

కంకిపాడు, న్యూస్‌టుడే

ఇటీవల భారీ వర్షాలు, వరదల ప్రభావం కూరగాయల దిగుబడిపై అధికంగా ఉంది. నియోజకవర్గంలో వీటి ఉత్పత్తి 50 శాతానికి తగ్గింది. ప్రధానంగా ఈ ప్రాంతంలో సాగు చేసే బెండ, వంగ, దొండ, కాకర, పొట్ల, బీర, సొర తదితర కాయగూరలతో పాటు తోటకూర, గోంగూర, పుదీనా, చుక్కకూర, కొత్తిమీర, మెంతి కూర తదితర ఆకుకూరల మడులు ముంపునకు గురవడంతో కుళ్లిపోయాయి. ఇతర ప్రాంతాల నుంచి వీటిని దిగుమతి చేసుకుంటున్నామని వ్యాపారులు చెబుతున్నారు. క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి, కంద దుంపల ధరలూ 50 శాతం అధికమయ్యాయి. ఇక సాధారణ కుటుంబీకులు కూరగాయల మార్కెట్‌కు వెళ్లాలంటే వెనుకాడే పరిస్థితేర్పడింది. అల్లం, వెల్లుల్లి ధరలో గత ఆరు నెలలుగా అసాధారణ రీతిలో కొనసాగుతున్నాయి. గత నెల రోజుల్లో ఉల్లి ధరలూ రెట్టింపు కాగా కోడి గుడ్ల రేట్లకూ రెక్కలు వచ్చాయి.

దుకాణాల వెలవెల

ధరలు పెరగడంతో రైతు బజార్‌లతోపాటు ప్రైవేటు కూరగాయాల దుకాణాలు వెలవెల బోతున్నాయి. వినియోగదారులు తమ ఆదాయానికి తగుట్టుగానే కొద్ది పరిమాణంలోనే కొలుగోలు చేస్తున్నారు. కొత్త పంట చేతికి వచ్చేవరకు అంటే నెల రోజులు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.


అందుబాటులో లేని ఆకుకూరల దుకాణం

బయట మార్కెట్‌లో 30 శాతం అధికంగా..

రైతు బజార్‌లో నాణ్యమైన సరకు లభించడం లేదని కొందరు, అందుబాటులోలేక మరికొందరు బయట మార్కెట్, మాల్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడపై ధరల కంటే సరాసరిన 30 శాతం అధికంగా ఉంటోంది. రైతు బజార్‌లోనూ పైన పేర్కొన్న ధరల కంటే 10 శాతం అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణ ఉంది. పేద, మధ్యతరగతి కుటుంబాలవారు కూరగాయల కొనుగోలుకు వెళ్లడానికి వెనుకడుగు వేస్తున్నారు.


పాడైన దొండ పందిరి

కంకిపాడు రైతు బజారులో ధరవరలు (నిన్నటివి)

కిలో టమాటా రూ.56, వంగ-28, బెండ-25, కాకర-34, బీర-34, క్యాబేజీ-23, క్యారెట్-45, దొండ-34, ఉల్లి-57, గోరుచిక్కుడు-30, దోస-28, సొర-15(ఒకటి), పొట్ల-25 (ఒకటి), అరటి కాయ (ఒకటి)-6, చిక్కుడు-50, చామదుంప-37, అల్లం-140, వెల్లుల్లి-330, ముల్లంగి-10(ఒకటి), ఆకుకూరల చిన్నకట్ట-10, గోంగూర-50, నిమ్మ-50(డజను), బొప్పాయి-42, పిచ్చుక పొట్ల కిలో-32, గుడ్లు-5.60(ఒకటి).

తెదేపా విస్తృత స్థాయి సమావేశం నేడు

పెనమలూరు, న్యూస్‌టుడే: పెనమలూరు నియోజకవర్గ తెదేపా విస్తృతస్థాయి సమావేశం పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే బోడేప్రసాద్, తెదేపా ముఖ్యనేతలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. సమావేశానికి తెదేపా, జనసేన, భాజపా నేతలు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

ఉపకార వేతనాల పంపిణీ

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : వేలేరులోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవాస్య బాలుర పాఠశాలను ఎంఈవో శ్రీరాంబాలాసింగ్ మంగళవారం సందర్శించారు. విద్యార్థులకు ప్రతి నెల చెల్లించే ఉపకారా వేతనాలు పంపిణీ చేశారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన క్రీడాల్లో ప్రతిభ కనబర్చిన వారిని, వ్యాయామోపాధ్యాయుడు బలరామ్‌ని అభినందించారు. ప్రిన్సిపల్ సునీత పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

హనుమాన్ జంక్షన్: స్థానిక అభయాంజనేయ స్వామి ఆలయంలో రాజమండ్రికి చెందిన అరిరెడ్డి అప్పారావు, వీరరామ వమ్మ దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం భక్తులకు అన్నదానం చేశారు. ఈవో మాచిపూడి శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.

మూడు నెలలకోసారి రక్తదానం చేయొచ్చు

కానూరు, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతులు మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చని రెడ్‌క్రాస్ సొసైటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ మదన్ మోహన్ అన్నారు. మంగళవారం వీఆర్ సిద్ధార్థ విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేయడం ద్వారా బీపీ తగ్గి గుండె జబ్బులు రావడం తగ్గుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ బాధ్యులు కల్యాణ్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మెప్మా సీఎంఎంగా దయావతి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు నగర పంచాయతీ మెప్మా విభాగం సిటీ మిషన్ మేనేజరుగా దయావతిని మంగళవారం మెప్మా పీడీ నియమించారు. ఆమె ఉయ్యూరు మెప్మాలో బాధ్యతల్ని స్వీకరించారు. ఇక్కడున్న సీఎంఎం సుధారాణి బదిలీపై వెళ్లారు. సీఎంఎం దయావతి గతంలో ఉయ్యూరు నగర పంచాయతీ మెప్మా విభాగంలో సేవలందించారు.

వృద్ధులను ఆదరించడం బాధ్యత

గన్నవరం గ్రామీణం: వృద్ధులను ఆదరించడం బాధ్యతని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. చిన్నఅవుటపల్లి పుణ్యా ఛారిటీస్, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం సొసైటీ అధ్యక్షుడు విజయభూషణ్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. పెద్దఅవుటపల్లి జోసెఫ్‌తంబి ఆశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు, పీవీ సత్యనారాయణ, వి.కామరాజు, గన్నే వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పోరంకి, న్యూస్‌టుడే: అనుమోలు ఆదరణ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అనుమోలు ప్రభాకర పోరంకి పరిధి బీజేఆర్ నగర్ వర్సిటీలో వృద్ధులను సన్మానించారు.


నాగేశ్వరరావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తదితరులు

ధర్మ పరిరక్షణ పాదయాత్ర

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో హిందూ సనాతన ధర్మ పరిరక్షణ కోసం జనసేన మీడియా సమన్వయకర్త గరికపాటి శివశంకర్ పాదయాత్ర చేశారు. మంగళవారం ఉదయం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ఈ యాత్ర ప్రారంభమైంది. వివిధ గ్రామాల మీదుగా విజయవాడ కనక దుర్గమ్మ ఆలయం వరకు దీన్ని నిర్వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పాదయాత్రలో గరికపాటి శివశంకర్

శాస్త్రవిజ్ఞానంతో మూఢనమ్మకాలకు అడ్డుకట్ట

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : శాస్త్ర విజ్ఞానం పెంపొందించుకోవడం ద్వారా సమాజంలో మూఢ నమ్మకాలు, సాంఘిక దురాచారాలకు అడ్డుకట్ట వేయవచ్చని జన విజ్ఞాన వేదిక మండల గౌరవాధ్యక్షుడు వీరమాచనేని సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం బాపులపాడులో మండల స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఆరుగొలను జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రైవేటు పాఠశాలల విభాగంలో వీరవల్లి వాణీ విద్యానికేతన్ విద్యార్థులు ప్రథమ బహుమతులు దక్కించుకున్నారు. విజేతలకు జన విజ్ఞాన వేదిక మండల కార్యదర్శి దారపురెడ్డి భాస్కర్, మానవత కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, హెచ్ఎం టీవీ నాగేశ్వరరావు బహుమతులు అందజేశారు.


బహుమతులు అందుకున్న వారితో ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక నాయకులు

వాహనచోదకులకు నైపుణ్యం అవసరం

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు నైపుణ్యం పెంపొందించుకోవడం ఎంతో అత్యవసరమని విజయవాడ ట్రాఫిక్ డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు సూచించారు. నైపుణ్యంతో వేగ నియంత్రణ అలవడుతుందని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. అంపాపురం మోడల్ డ్రైవింగ్ స్కూల్‌లో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ఆయన మంగళవారం ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కృష్ణా జిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు నాగుమోతు రాజా అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.


ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న డీసీపీ కృష్ణమూర్తినాయుడు

వైద్య ఖర్చులకు రూ.25 వేలు సహాయం

ఉయ్యూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎల్ఐసీ కార్యాలయం వాచ్‌మెన్ కుమార్తె స్వాతి ప్రసవ ఖర్చు కోసం బీవీఆర్ ట్రస్ట్ ఛైర్మన్ బి.వెంకటరెడ్డి ఆర్థిక సహాయంగా రూ.25 వేలు అందించారు. బీవీఆర్ యూత్ అధ్యక్షుడు శ్యామ్, ట్రస్ట్ ప్రతినిధి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న విమానాశ్రయ డైరెక్టర్ లక్ష్మీకాంతరెడ్డి

రక్తదాన దినోత్సవం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో జాతీయ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పలువురు ఉద్యోగులు రక్తదానం చేశారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు డా.టీఎస్ఎస్ బాలాజీ, స్థానిక ప్రతినిధి మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఉయ్యూరు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నేరెళ్ల వేణు అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా లయన్స్ జిల్లా క్యాబినేట్ డిప్యూటీ కార్యదర్శి నూకల సాంబశివరావు హాజరయ్యారు.

వరి పొలాల పరిశీలన

కడవకొల్లు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: కడవకొల్లులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం వ్యవసాయ శాఖ డీడీఏ ఎస్.మనోహర్, గన్నవరం ఏడీఏ ఎం.సునీల్, ఏవో బి.నిస్సిగ్రేస్‌లు రైతులతో కలిసి వరి పొలాలు పరిశీలించారు. పురుగు మందులు వినియోగాన్ని తగ్గించాలని, సేంద్రియ ఎరువులను వాడాలని సూచించారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

పెనమలూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ మనోహర్ రైతులకు సూచించారు. పెనమలూరు, చోడవరం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తుంది' కార్యక్రమానికి ఆయన అధికారులతో కలిసి హాజరై వరిపొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయ యాంత్రీకరణపై రైతులు ఆసక్తి చూపాలని తెలిపారు. రబీలో జొన్న, మొక్కజొన్న పంటలను అంతర పంటగా సాగుచేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గన్నవరం ఏడీఏ సునీల్, మండల వ్యవసాయశాఖాధికారి కె.శైలజ, వీఏఏలు వంశీ, అనూష, రైతులు పాల్గొన్నారు.

జీవితంలో రాణించాలంటే కమ్యూనికేషన్ కీలకం

కానూరు, న్యూస్‌టుడే: వృత్తిపరమైన జీవితంలో రాణించాలంటే కమ్యూనికేషన్ చాలా కీలకమని విశ్రాంత ప్రిన్సిపల్ ఎం.నళిని అన్నారు. పీవీపీ సిద్ధార్థలో మంగళవారం ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రిన్సిపల్ కె.శివాజీబాబు, ఎంబీఏ విభాగాధిపతి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గొర్రెపోతుల చోరీ

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : పాకలో కట్టేసిన గొర్రెపోతులను దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన ఉంగుటూరు మండలం మానికొండలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన క్రిష్టంశెట్టి వేణు అనే గొర్రెల కాపరి రాత్రి ఇంటి ఆవరణలోని పాకలో గొర్రెలను కట్టేసి పడుకున్నారు. తెల్లారి లేచి చూసేసరికి మూడు గొర్రె పోతులు కనిపించలేదు. దీంతో ఉంగుటూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులు ఆకునూరుకు చెందిన గరికె కిరణ్, కట్టా నాగబాబు, ఓగిరాలకు చెందిన దోనేపూడి లక్ష్మీవరప్రసాద్‌గా గుర్తించి అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేపట్టారు.


తాడిగడపలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్..


పోరంకి: బోడే వెంకటరామ్ తదితరులు


బాపులపాడు: ఎమ్మెల్యే వెంకట్రావు, నాయకులు

పింఛన్ల పెంపు ఘనత చంద్రబాబుదే

తాడిగడప(కానూరు), పోరంకి, పెనమలూరు: తాడిగడప శ్రీనివాసనగర్ కట్ట మీద లబ్ధిదారులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పింఛన్లు పంపిణీ చేశారు. పెనమలూరులో తొలిరోజే 99 శాతం పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పింఛన్లు పంపు ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందన్నారు.

హనుమాన్ జంక్షన్: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు సీఎం చంద్రబాబు శ్రమిస్తున్నారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. బాపులపాడులోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు నగదు అందించారు. బాపులపాడులో ఉప సర్పంచి దుట్టా శివన్నారాయణ, జనసేన సమన్వయకర్త రమేష్, తెదేపా నాయకులు వీరమాచనేని సత్యప్రసాద్, అట్లూరి శ్రీను, వేలేరులో వేములపల్లి శ్రీనివాసరావు, రంగన్నగూడెంలో గోపాలకృష్ణ, వీరవల్లిలో ఉమా ప్రసాద్, అజయ్ ఆధ్వర్యంలో పంపిణీ కొనసాగింది.


గన్నవరంలో ఆసుపత్రిలో దుర్గకు నగదిస్తూ..

15 కిలోమీటర్లు వెళ్లి .. పునాదిపాడు (కంకిపాడు), న్యూస్‌టుడే: పునాదిపాడుకు చెందిన నక్కా దుర్గ అనే ఫించనుదారు అనారోగ్యంతో గన్నవరం సమీప చినఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతోంది. పింఛను తీసుకోడానికి స్వగ్రామం రాలేని పరిస్థితిని గుర్తించిన సచివాలయ ఉద్యోగి పవన్ మంగళవారం తన సొంత ఖర్చుతో ఆసుపత్రికి వెళ్లి సొమ్ము అందజేశారు. ఎంపీడీవో అనూష, సర్పంచి విజయకుమారి పవన్‌ని అభినందించారు.


విజయవాడ ఆసుపత్రిలో అన్నమ్మకు..

తోపుడుబండ్ల అందజేత

కానూరు: కానూరు పంటకాలువ రోడ్డులో పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులకు రూ.50వేలు విలువైన తోపుడు బండ్లను బషీర్ ఫౌండేషన్ ఛైర్మన్ షేక్‌బషీర్ అందజేశారు.



సూర్యాలయంలో రుద్రాభిషేకం

పోరంకి, న్యూస్‌టుడే: పోరంకి సూర్యాలయంలో మాసశివరాత్రి ఉత్తర నక్షత్రం సందర్భంగా శివునికి మంగళవారం రుద్రాభిషేకం, శాంతి కల్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తోటకూర కాశీ విశ్వేశ్వరరావు, ప్రధానార్చకులు దశరథ రామశర్మ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఈడుపుగల్లులో మంగళవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో ఉయ్యూరు జడ్పీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లా పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోత్స్నాదేవి తెలిపారు. ఏడు విభాగాల్లో ప్రతిభచూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని మండల స్పోర్ట్స్ అధికారి రమణ అన్నారు. అండర్-14 పోటీల్లో పి.లక్ష్మి హేమంత్ 200, 400 మీటర్ల పరుగులో ప్రథమ, జి.జీవన్‌కుమార్ లాంగ్‌జంప్‌లో ద్వితీయ, ఎస్.రాజేష్ 4+100 రిలే పరుగులో ప్రథమ, ఎం.సాయిలక్ష్మి 400 మీటర్ల పరుగులో తృతీయ స్థానం, పి.ఖతీజ డిస్కస్‌త్రోలో తృతీయ స్థానం సాధించారన్నారు. అండర్-17లో ఎం.వెన్నెల 400 మీటర్లు, 4+400 మీటర్ల పరుగులో ద్వితీయ, పి.పవిత్ర 200 మీటర్లు, 4+100 మీటర్ల రిలే పరుగులో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. వీరందరూ త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు అర్హులన్నారు.

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఇటీవల గన్నవరంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ఆటల పోటీల్లో బాపులపాడు, వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన పలువురు విద్యార్థులు విజేతలుగా నిలిచారు. జిల్లా స్థాయి పోటీలకు వీరు అర్హత సాధించిన నేపథ్యంలో మంగళవారం ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు టీవీ నాగేశ్వరరావు, పి.నిర్మల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం వీరిని, వీరికి శిక్షణనిచ్చిన వ్యాయామోపాధ్యాయులను అభినందించింది.


ఉయ్యూరులో..

గన్నవరం గ్రామీణం: గన్నవరం నియోజకవర్గ స్థాయి బాలుర, బాలికల క్రీడా జట్ల ఎంపికలు మంగళవారంతో ముగిసినట్లు పీడీ చందు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులందరికీ దాత కేవీఆర్ కిశోర్ టీ షర్టులను వితరణగా అందజేశారు.

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని ఈడుపుగల్లు జడ్పీ పాఠశాల ఆవరణలో నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్ టోర్నమెంట్ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. స్థానిక జడ్పీటీసీ సభ్యుడు బాకీబాబు, సర్పంచి ఇందిరల ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభం కాగా.. మండలంలోని 27ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన సుమారు 350మంది విద్యార్థులు పాల్గొన్నారు


వీరవల్లి క్రీడాకారులతో ఉపాధ్యాయులు


కంకిపాడు: పోటీలు ప్రారంభిస్తున్న బాకీబాబు తదితరులు

వైభవంగా ప్రతిష్ఠా మహోత్సవం

యనమలకుదురు(పెనమలూరు): స్థానిక నూతనంగా నిర్మించిన పునీత చిన్న తెరేసమ్మ దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవం క్రైస్తవ మతాచారాల నడుమ మంగళవారం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా విజయవాడ కతోలిక పీఠం బిషప్ మోస్ట్.రెవ.ఫాదర్ యేలేటి విలియం జయరాజు హాజరై సమష్టి దివ్య పూజాబలి నిర్వహించారు. మతపెద్దలు మువ్వల ప్రసాద్, కొలకాని మరియన్న భక్తులు పాల్గొన్నారు.


ప్రార్థనల్లో మతపెద్దలు

బాలయోగి నిస్వార్థ ప్రజానాయకుడు

పెనమలూరు, న్యూస్‌టుడే: మాజీ లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి అన్ని పార్టీల వారికి ఆదర్శనీయమని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. బాలయోగి జయంతి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రసాద్ పార్టీ నేతలతో కలిసి బాలయోగి చిత్రపటానికి నివాళులర్పించారు.


బాలయోగికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, తెదేపా నేతలు

పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

రామవరప్పాడు, న్యూస్‌టుడే : వరద సమయంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం రామవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛతే సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. డివిజన్ పంచాయతీ అధికారి ప్రసాద్, సర్పంచి వరి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి గంటా రామ్మోహన్‌రావు, మాజీ ఉప సర్పంచి కొల్ల ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కార్మికులతో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ తదితరులు

జీవనోపాధికి భరోసా కల్పించాలి

కంకిపాడు, న్యూస్‌టుడే: మద్యం దుకాణాల్లో గత ఐదేళ్లుగా పని చేస్తున్న ఒప్పంద ఉద్యోగులు మంగళవారం కంకిపాడులో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు వీరంకి రవి, అంబుల రాము... మాట్లాడుతూ ఉద్యోగ, జీవనోపాధికి భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఎటువంటి హామీ లేకుండా ప్రైవేటు వ్యక్తులకు దుకాణాలు అప్పగించే సమయంలో తమ భవిష్యత్‌ను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ఇతరశాఖల్లోనైనా ఒప్పంద విధానంలో ఉపాధి కల్పించాలని కోరారు.

పొదుపు సొమ్ముతో వంటపాత్రలు, క్రీడా సామగ్రి వితరణ

మంతెన (కంకిపాడు), న్యూస్‌టుడే: మంతెన గ్రామానికి చెందిన కొందరు మహిళలు తాము పొదుపు చేసుకున్న సొమ్ముతో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలకు మధ్యాహ్న భోజనం తయారీకి వంట పాత్రలు, విద్యార్థులకు క్రీడా పరికరాలను మంగళవారం అందజేశారు.

గుడివాడ

●గుడివాడ ●పామర్రు ●అవనిగడ్డ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య



ఓపెన్‌జిమ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి

చల్లపల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోందని ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. మంగళవారం చల్లపల్లి మండలం కొత్తమాజేరు జడ్పీ పాఠశాలలో షిప్పింగ్ కార్పొరేషన్ సంస్థ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, డిజిటల్ లైబ్రరీలను ఎంపీ బాలశౌరి ప్రారంభించారు. ఎంపీ కృషితో రూ.38 లక్షలతో డిజిటల్ లైబ్రరీ భవనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో షిప్పింగ్ కార్పొరేషన్ సంస్థ ఇండిపెండెంట్ డైరెక్టర్ కె.ఎన్.పి.చక్రవర్తి, సీనియర్ మేనేజర్ నీరజ్ బాజ్‌పాయ్, ఎంపీపీ కోట విజయరాధిక, సర్పంచి కళ్లేపల్లి లక్ష్మి, కూటమి నేతలు చోడగం విమల్‌కృష్ణ, గరికపాటి శివ, గుడివాక శేషుబాబు, నిడమానూరి దిలీప్‌కుమార్, కోనేరు బలరాం, మోర్ల శివ, బొర్రా అగ్గిరాముడు, తుమ్మలగుంట గోపాలకృష్ణ, కమ్మిలి పెదబాబు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు



సమస్యలు తెలుసుకుంటున్న రాము

గుడ్లవల్లేరు: ప్రజావేదిక ద్వారా వస్తున్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండలంలోని డోకిపర్రు, పెంజెండ్రలలో మంగళవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ఇళ్ల స్థలాలు సమస్యలు, పింఛన్ల కోసం దరఖాస్తులు అందుతున్నాయని, అందుకే ఇళ్లస్థలాల సమస్యలపై గ్రామాలవారీగా వివరాలు సమీకరిస్తున్నామని, అర్హులైన పింఛన్‌దారుల కోసం పరిశీలన చేయిస్తున్నట్లు చెప్పారు. అందరికీ మంచి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ భాజపా, జనసేన కన్వీనర్లు బూరగడ్డ శ్రీకాంత్, దావులూరి సురేంద్రబాబు, చేకూరి జగన్మోహన్‌రావు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా పనిచేయండి

గుడివాడ గ్రామీణం: అధికారులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. ఎమ్మెల్యే రామును మంగళవారం ఎక్సైజ్ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు మేలు చేసేలా అందరూ పని చేయాలన్నారు. సీఐ పి.వెంకటరమణ, ఎస్సైలు హేమ సుస్మిత, ఆశాలత పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోన్న ప్రభుత్వం



దివ్యాంగురాలికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదల జీవితాలలో వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. మంగళవారం ఆయన స్థానిక ఒకటో వార్డులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, డయాలసిస్ బాధితులు, గుండె వ్యాధి పీడితులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛను సొమ్ము పెంచి అందిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు యలవర్తి ఆది, అడపా వెంకటేశ్వరరావు, గాలం శ్రీను, కర్రా సుధాకర్, కంచర్ల ఆనంద్, గుడివాక పద్మాయ్, పంచాయతీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పండగలా పింఛన్ల పంపిణీ



పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

కూచిపూడి, న్యూస్‌టుడే: పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఒక పండగలా నిర్వహిస్తున్నామని, ఎవరూ గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరగకుండానే ఇంటికే నేరుగా తీసుకు వచ్చి సచివాలయ సిబ్బంది అందిస్తున్నారని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. మొవ్వ మండలం అవురుపూడిలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నాయకులు తాడిశెట్టి నరేష్, లింగమనేని రామలింగేశ్వరరావు, వీరంకి తులసీదాసు, వీర్ల నరేష్ పాల్గొన్నారు.

ఈకేవైసీ గడువు 3 వరకు పొడిగింపు

పమిడిముక్కల: రైతులు వివిధ వ్యవసాయ పథకాల లబ్ధి పొందేందుకు ఉద్దేశించిన ఈకేవైసీ నమోదు గడువును ఈనెల 3 వరకు పొడిగించారని మండల వ్యవసాయాధికారి ఎస్.గణేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మంటాడ, గురజాడలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంకా నమోదు చేసుకోని రైతులు వెంటనే స్పందించాలన్నారు. మండల పశువైద్యాధికారి రామ్‌నరేష్ పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో రహదారులు అత్యంత అధ్వానంగా మారాయి. అప్పట్లో రోడ్లపై ఏర్పడిన గుంతల్లో వాన నీరు నిలిచి తటాకాలను తలపించేవి. రహదారుల నిర్మాణం ఏమో గాని.. కనీసం గుంతలు పూడ్చింది కూడా లేదు. ఇలా ప్రజలను పీడించిన వైకాపా పాలనకు ప్రజలు చరమగీతం పాడారు. ప్రజలు ఎన్నుకున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వైకాపా పాలనలోని దుర్భర పరిస్థితులను మార్చేందుకు చర్యలు ప్రారంభించింది. గ్రామీణ రహదారులకు మహర్దశ కలుగుతోంది.



సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయనున్న అశ్వారావుపాలెం చెరువు రహదారి

అవనిగడ్డ నియోజకవర్గంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల అభివృద్ధిపై ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దృష్టి సారించారు. సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి చర్చించారు. ఉపాధి హామీ పథకం ద్వారా నియోజకవర్గంలో 36.8 కి.మీ మేర సీసీ రహదారులను రూ.23.61 కోట్లతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ క్రమంలో అవనిగడ్డ మండలంలో 104, చల్లపల్లిలో 59, ఘంటసాలలో 49, మోపిదేవిలో 79, కోడూరులో 49, నాగాయలంకలో 51 సీసీ రహదారులు నిర్మించనున్నారు. అక్టోబరు 13, 14 తేదీల్లో ఈ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

పామర్రు నియోజకవర్గంలో రూ.17.95 కోట్లతో..

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: పామర్రు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 312 పనుల్లో 296 రోడ్లను, 27.00 కిలోమీటర్ల మేర రూ.1795.00 లక్షలతో సీసీ రోడ్లుగా నిర్మించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ పనులు 2025 మార్చి లోపు పూర్తిచేయాల్సి ఉంది. అవసరమైన చోట ప్రభుత్వ సముదాయ భవనాల ప్రహరీల నిర్మాణాలు 12, నాలుగు శ్మశానవాటికల్లో షెడ్ల నిర్మాణాలు కూడా జరగనున్నాయి. మరో వారంలో గ్రామాల్లో పనులు ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తెలిపారు.

మండలాల వారీగా అభివృద్ధి చేయనున్న రహదారులు

మండలం	పనులు	నిర్మాణం కానున్న రోడ్లు	దూరం (కి.మీ)	అంచనా (లక్షల్లో)
మొవ్వ	81	77	6.00	428.50
పామర్రు	85	83	7.30	447.10
తోట్లవల్లూరు	47	43	4.50	311.00
పమిడిముక్కల	62	62	5.90	357.30
పెదపారుపూడి	37	31	3.30	251.10



బాగుపడనున్న అంతర్గత రోడ్డు

నియోజకవర్గ క్రీడా పోటీలు ప్రారంభం



జెండా ఊపి పరుగుపందెం ప్రారంభిస్తున్న ఎస్టీపీ కుమార్

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డ గురుకుల పాఠశాలలో స్కూల్ గేమ్స్ సమాఖ్య ఆధ్వర్యంలో అవనిగడ్డ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గురుకులం ప్రధానాచార్యులు ఎస్టీపీ కుమార్ బాలుర పరుగు పందె పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసానికి, శరీర దృఢత్వానికి దోహద పడతాయన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి 175 మంది విద్యార్థులు పోటీలకు హాజరయ్యారు. విద్యార్థినీ, విద్యార్థులకు విడివిడిగా పరుగు పందెం, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్ తదితర పోటీలను నిర్వహించారు. గురుకులం వ్యాయామోపాధ్యాయుడు గుంటూరు వీరకుమార్‌తోపాటు వివిధ పాఠశాలలకు చెందిన వ్యాయామోపాధ్యాయులు పాల్గొని పోటీలను నిర్వహించారు.

ఓటు నమోదు చేసుకోండి



దరఖాస్తు పత్రాలు పంపిణీ చేస్తున్న తలశిల స్వర్ణలత

నాగాయలంక, న్యూస్‌టుడే: కృష్ణా-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు తమ ఓటును నమోదు చేయించుకోవాలని కృష్ణాజిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత కోరారు. మంగళవారం ఆమె ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిశారు. జనసేన పార్టీ సెంట్రల్ జోన్ కమిటీ సభ్యులు బండ్రెడ్డి మల్లికార్జునరావు, మండల ఉపాధ్యక్షులు బోనం పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

పంటనష్టం నమోదుకు మరో అవకాశం

చల్లపల్లి, న్యూస్‌టుడే: వరదల కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలు నమోదు చేసుకోవడానికి మరో అవకాశం కల్పించినట్లు మండల వ్యవసాయశాఖ అధికారిణి జి.సాయి సింధు మంగళవారం తెలిపారు. పంటనష్టం జరిగి పరిహారం అందని వారు, తమ పేర్లు నమోదు చేయలేదని అభ్యంతరాలు వ్యక్తం చేసే రైతులు మరోసారి వివరాలు నమోదు చేయించుకోవచ్చని తెలిపారు. ఈనెల 3 నుంచి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. చల్లపల్లి మండలం మాజేరులో ప్రత్యేక బృందం పర్యటించి రైతుల నుంచి వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రాప్ నమోదుకు ఈనెల 4 ఆఖరు తేదీ అని చెప్పారు.

విద్యతో సమాజంలో గుర్తింపు

ఘంటసాల, న్యూస్‌టుడే : విద్య ద్వారా సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎన్నారై గొర్రెపాటి రంగనాథబాబు అన్నారు. ఘంటసాల అంబేద్కర్‌నగర్‌కు చెందిన గొరుముచ్చు నాంచారయ్య ఛారిటబుల్ ట్రస్టు అధినేత అరుణ్‌కుమార్-లలిత దంపతుల సహకారంలో దిరిశంవానిగూడెంలో రూ.75 వేలతో నిర్మించిన వాటర్ ట్యాంకు, హ్యాండ్ వాష్ బేసిన్, ఇతర మౌలిక సదుపాయాలను మంగళవారం ఎన్నారైలు రంగనాథబాబు, గొర్రెపాటి సురేంద్రబాబు-ఉమాదేవి దంపతులు, అరుణ్‌కుమార్-లలిత దంపతులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ, గొర్రెపాటి విద్యాట్రస్టు ప్రతినిధి కొండపల్లి రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యురాలు దిరశం వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

4న మండల పరిషత్తు సమావేశం

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అవనిగడ్డ మండల పరిషత్తు సాధారణ సమావేశం ఈనెల 4వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు జరుగుతుందని ఎంపీడీవో ఎం.మరియాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొంటారని, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

కొనకళ్లకు అభినందనలు



మోపిదేవి, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఛైర్మన్‌గా నియమితులైన కొనకళ్ల నారాయణరావుకు మంగళవారం మోపిదేవి ఎంపీపీ రావి దుర్గావాణి, నాయకులు రావి నాగేశ్వరరావు, జనార్దరావు, కావూరి రామకృష్ణ, చందన రంగారావు, బళ్ల సీతారామప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు కలిసి శాలువాలతో సత్కరించారు.



ఎంపికైన జట్లతో పీఈటీలు

షటిల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

కోసూరు(కూచిపూడి), న్యూస్‌టుడే: కోసూరులో పామర్రు నియోజకవర్గస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక మంగళవారం నిర్వహించారు. కోసూరు సన్‌ఫ్లవర్ స్కూలులో జరిగిన కార్యక్రమంలో ఎంపికైన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జట్లు వచ్చే నెలలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటాయి. నియోజకవర్గ క్రీడా ఇన్‌ఛార్జి జవహర్, మొవ్వ మండల క్రీడా పోటీల ఇన్‌ఛార్జి చందు, సన్‌ఫ్లవర్ పాఠశాల ప్రిన్సిపల్ జోషప్, పలువురు వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి



మొవ్వ (కూచిపూడి): మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం మహాత్మాగాంధీ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మాధవి, వైస్ ప్రిన్సిపల్ కె.ఆర్.మంజుల, అధ్యాపకులు ఎం.సుందరరావు, ఎల్.వి.కృష్ణారావు, కృష్ణమోహన్, శివనాగేశ్వరరావు, జి.సురేష్‌బాబు, సునీత, జగదాంబ, డాక్టర్ వసుధ, ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

కూచిపూడి: అవురుపూడిలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన బాధితుడు నాగులపాటి వీరాస్వామి కుటుంబానికి మొవ్వ మండల ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ గృహోపకరణాలను అందించింది. సొసైటీ అధ్యక్షుడిగా ఉన్న తహసీల్దారు కె.మస్తాన్ వ్యక్తిగతంగా రూ.5 వేలు అందించారు. రెడ్‌క్రాస్ ఛైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో వంటపాత్రలు, వడ్డన సామగ్రి, టార్పాలిన్ తదితరాలను అందించగా, కూచిపూడి రోటరీక్లబ్ తరపున దుప్పట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా స్థానిక నాయకులతో కలిసి బాధిత కుటుంబానికి రూ.5వేలు సాయం అందించారు.

అంగన్‌వాడీ సహాయకుల పోస్టుల భర్తీకి చర్యలు

పామర్రు: పామర్రు పంచాయతీ పరిధిలోని కంచర్లవానిపురం, ఎలమర్రు రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సహాయకుల పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని సీడీపీవో వి.భానుశ్రీ మంగళవారం తెలిపారు. అర్హత, ఆసక్తి గల వారు ఈనెల 10లోపు సీడీపీవో కార్యాలయంలో దరఖాస్తులు అందించవచ్చని సూచించారు.

పెదపారుపూడి: చినపారుపూడి అంగన్‌వాడీకేంద్రంలో సహాయకురాలి పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని సీడీపీవో సూచించారు.

శరన్నవరాత్రి ఉత్సవాలు జయప్రదం చేయాలి



దసరా ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ లంకమ్మ ఆలయంలో ఈ నెల 3 నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఉత్సవాల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కూనపరెడ్డి వెంకట పరుశురామ్, ఎ.హరిబాబు, ఎం.పూర్ణ, పి.శివరామకృష్ణ, అన్నపరెడ్డి వెంకటేశ్వరరావు, యాసం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి శ్రీభీమేశ్వరస్వామి ఆలయంలో...

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీభీమేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈనెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో కందుల వేణుగోపాలరావు తెలిపారు. దేవాదాయ శాఖ పర్యవేక్షణలోనే ఉత్సవాలు జరుగుతాయన్నారు.

పమిడిముక్కల: శరన్నవరాత్రులు సందర్భంగా మంటాడలోని శ్రీఅలివేలుమంగ పద్మావతి సమేత వైకుంఠవెంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో ఈనెల 3 నుంచి 12 వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతాయని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అగస్త్య రాజు రామమోహనరావు, ఈవో మాధవీలత తెలిపారు. అమ్మవార్లకు నిత్యం సహస్ర కుంకుమార్చనలు జరుగుతాయన్నారు.

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: వేకనూరులోని గంగా పార్వతీ సమేత ఉభయముక్తేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 3 నుంచి 12 వరకు దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ఘంటసాల వేంకటేశ్వరశాస్త్రి మంగళవారం తెలిపారు.

☛ వేకనూరులోని సంతాన వేంకటేశ్వరస్వామి, పులిగడ్డలోని వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఈనెల 3 నుంచి 12 వరకు జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గీతా మందిరంలో ఈ నెల 3 నుంచి 12 వరకు రాజ్యలక్ష్మి అమ్మవారికి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా రోజూ అభిషేకాలు, పూజలు, అలంకారాలు చేయనున్నట్లు మందిర కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారు గాయత్రిదేవి, గజలక్ష్మీదేవి, గంగాదేవి, ధనలక్ష్మి దేవి, సరస్వతిదేవి, దుర్గాదేవి, రాజ్యలక్ష్మిదేవి అలంకారాలతో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని చెప్పారు.

వృద్ధుల ఆలోచనలు సమాజ ప్రగతికి దోహదం



గుడివాడ: మాట్లాడుతున్న సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొగ్గరపు తిరపతయ్య

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: వృద్ధులు పనికిరాని వస్తువులు కాదని..వారి ఆలోచనలు, అనుభవం సమాజ ప్రగతికి దోహదపడతాయిని కృష్ణా జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గుడివాడ అధ్యక్షుడు బొగ్గరపు తిరపతయ్య పేర్కొన్నారు. స్థానిక ఏజీకే ఉన్నత పాఠశాలలో కృష్ణా జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి 34వ ప్రపంచ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. వృద్ధుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి, కార్యదర్శి చిన్నం గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: సహాయం కోసం 14567 హెల్ప్‌లైన్‌ను ఉపయోగించుకోవాలని వరిష్ఠ పౌరుల సంక్షేమసంఘ అధ్యక్షుడు రాఘవేంద్రరావు అన్నారు. మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన ప్రపంచ వృద్ధుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ జి.రవికాంత్ పాల్గొని మాట్లాడారు. అనంతరం వరిష్ఠ పౌరులు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొగ్గవరపు జాలయ్య, డాక్టర్ బీవీ అప్పారావు, పాండురంగారావు, వరిష్ఠ పౌరుల సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు చిమటా సూర్యనారాయణలను సన్మానించారు. పామర్తి వెంకటనారాయణ, అన్నే రమేష్ చక్రాల రాజు, పౌలురాజు, కోటిరెడ్డి పాల్గొన్నారు.

అవనిగడ్డ: ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు ఎం.రామకృష్ణ నేతృత్వంలో సమావేశం ఏర్పాటు చేశారు. వృద్ధుల సమస్యలు, ఆరోగ్యం, కుటుంబ సభ్యులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. ప్రభుత్వం వృద్ధులకు ఇస్తున్న పింఛను పెంచాలని, 60 సంవత్సరాలు నిండిన అందరికీ పింఛను, ఆరోగ్య భద్రత, రైల్వే ప్రయాణంలో రాయితీ ఇవ్వాలని కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.



పామర్రు: వృద్ధులను సన్మానించిన సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘ సభ్యులు



అవనిగడ్డ: సమావేశంలో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

98 శాతం పింఛన్ల పంపిణీ

పామర్రుగ్రామీణం: మండలంలో సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అధికారులు చకచకా పంపిణీ చేశారు. తొలిరోజు మంగళవారం 98 శాతం మంది లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. మండలంలోని 17 సచివాలయాల పరిధిలో మొత్తం 7,938 పింఛన్‌దారులు ఉండగా 7,779 మందికి సొమ్ము అందించారు.

కోడూరు(అవనిగడ్డ): ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మండల వ్యాప్తంగా ఉదయం నుంచి ఉత్సాహంగా సాగింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులకు ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. మండల తెదేపా అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, రేపల్లె ఆంధ్రకుమార్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లి: చల్లపల్లి మండలంలో 8452 మంది లబ్ధిదారులకు గాను 8302 మందికి నగదు పంపిణీ చేసి 98.96 శాతం లక్ష్యాన్ని సాధించారు. చల్లపల్లిలో సర్పంచి పైడిపాముల కృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, మండలంలో ఆయా పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

పంట నష్టాల అంచనాలో అన్యాయం

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: రామనపూడి గ్రామంలో 250 ఎకరాల్లో పంట నష్టం జరగగా..అందులో 33 ఎకరాల్లో నష్టం లేదని నివేదిక ఇచ్చారని జిల్లా కలెక్టరుకు సోమవారం స్పందనలో ఫిర్యాదు చేశారు. రైతు గొరిపర్తి నానీ బాలాజీ మాట్లాడుతూ వ్యవసాయాధికారులు గ్రామంలో మురుగు కాలువ పక్కనున్న పొలాల్లో పూర్తిగా పంట నష్టం జరిగితే.. వాటిని రాయకుండా, బాగున్న పొలాలను నమోదు చేశారన్నారు. పంట నష్టం జరిగిన పొలాల వద్దకు అధికారులు రాకుండా కాకి లెక్కలు వేశారన్నారు. అన్నదాతలకు అన్యాయం చేయడంపై విచారించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని కలెక్టరును కోరామన్నారు.

కూటమి శ్రేణుల ప్రత్యేక పూజలు



నాగాయలంక, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో నిందితులకు తగిన శిక్ష వేయాలని కోరుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న దీక్షకు మద్దతుగా.. మంగళవారం నాగాయలంకలోని ప్రసన్న గణపతి ఆలయంలో కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, సజ్జా గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎడ్లబండి, స్తంభాన్ని ఢీకొట్టి బోల్తా పడిన లారీ



పల్టీకొట్టిన లారీ

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: జాతీయ రహదారి 216 మీద పెదప్రోలు వద్ద మంగళవారం ఉదయం ఇసుక లోడుతో వెళ్తున్న ఎడ్లబండిని అటుగా వచ్చిన ఓ లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో లారీ అదుపుతప్పి రహదారి పక్కనే ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని పక్కనే ఉన్న పంట పొలంలోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. లారీ రేపల్లె నుంచి మచిలీపట్నం వైపు ఖాళీ గోతాల లోడుతో వెళుతోందని పోలీసులు తెలిపారు. ప్రమాదంలో ఎద్దు కొమ్ము విరిగింది. ఎడ్లబండి నడుపుతున్న మత్తి గోపీకృష్ణకు గాయాలు కాగా, అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గోపీకృష్ణ ఫిర్యాదు మేరకు లారీ డ్రైవరుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వీరవెంకట సత్యనారాయణ తెలిపారు.

ఇసుక, బుసక తరలిస్తున్న వాహనాల పట్టివేత

నాగాయలంక, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా ఇసుక, బుసకను తరలిస్తున్న టిప్పరు, ట్రాక్టర్లను నాగాయలంక ఎస్సై కె.రాజేష్ పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఓ టిప్పర్ సోమవారం రాత్రి అవనిగడ్డ మండలం బందలాయిచెరువు ర్యాంపు వద్ద ఇసుక లోడుతో వెళ్తుండగా పట్టుకున్నారు. డ్రైవరు మేరుగు రామకృష్ణ, టిప్పరును స్టేషన్‌కు తీసుకెళ్లి వాల్టా కేసు నమోదు చేశారు. దిండి గ్రామం నుంచి బుసక లోడుతో నాగాయలంక వస్తున్న ట్రాక్టరును రేమాలవారి పాలెం వంతెన వద్ద పట్టుకున్నారు. ట్రాక్టరు యజమాని నంగేగడ్డకు చెందిన చెన్ను పూర్ణవీరరాఘవరావు, ట్రాక్టరును స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

నిజాయతీ చాటిన కాపలాదారు

చల్లపల్లి: చల్లపల్లి స్టేట్‌బ్యాంక్‌లో కాపలాదారుగా విధులు నిర్వహిస్తున్న వి.డేవిడ్ నిజాయతీని చాటుకున్నారు. రామానగరానికి చెందిన ఖాతాదారుడు రాజారావు బ్యాంకు ఆవరణలోని ఏటీఎంలో నగదు విత్‌డ్రా చేసేందుకు వచ్చి డబ్బులు రావడం లేదని సరిగ్గా చూసుకోకుండానే వెళ్లిపోయారు. అతను వెళ్లగానే మిషన్‌లో నుంచి రూ.7వేలు వచ్చాయి. ఈ మొత్తాన్ని గార్డ్ చూసి బ్రాంచి మేనేజర్ వి.భారతికి అందించాడు. సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా ఖాతాదారుడిని గుర్తించి నగదును బాధితుడికి అప్పగించారు. నిజాయతీగా వ్యవహరించిన గార్డును బ్యాంకు మేనేజర్ తదితరులు అభినందించారు.

మద్యం దుకాణాలకు తొలిరోజు 200 దరఖాస్తులు



- అడ్డొచ్చిన అమావాస్య సెంటిమెంట్
- మొత్తం లక్షకు పైగా అర్జీలు రావొచ్చని అంచనా
- నాన్ రీఫండబుల్ రుసుముల రూపేణా రూ.2 వేల కోట్ల ఆదాయం!
- ఆన్‌లైన్‌లో అర్జీల స్వీకరణకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

ఈనాడు - అమరావతి

రాష్ట్రంలో కొత్తగా మద్యం దుకాణాల కోసం ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించగా, తొలిరోజైన మంగళవారం 200కు పైగా వచ్చాయి. వీటిలో ఆఫ్‌లైన్ విధానంలో స్థానిక ఎక్సైజ్ స్టేషన్లలో నేరుగా సమర్పించినవే ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి ఎక్సైజ్ శాఖ సోమవారం అర్ధరాత్రి తర్వాత నోటిఫికేషన్ ఇచ్చిన సంగతి తెలిసిందే. మంగళవారం అమావాస్య కావడంతో వ్యాపారులు పెద్దగా ఆసక్తి చూపలేదు. మొత్తంగా లక్షకు పైగా దరఖాస్తులు రావొచ్చని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. నాన్ రిఫండబుల్ దరఖాస్తు రుసుముల రూపంలోనే దాదాపు రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నారు. 2017లో 4,380 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ ఇవ్వగా, ఒక్కో దానికి సగటున 18 చొప్పున మొత్తంగా 78 వేల దరఖాస్తులు అందాయి. ఈసారి 3,396 దుకాణాలకుగానూ ఒక్కో దానికి సగటున 30 వరకు దరఖాస్తులు పడతాయని అంచనా వేస్తున్నారు. ఈ నెల 9 వరకు గడువు ఉండగా, చివరి మూడు రోజుల్లో ఎక్కువ దరఖాస్తులు పడే అవకాశముంది.

ఆన్‌లైన్‌లో అయితే..

మద్యం దుకాణాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణకు ఎక్సైజ్ శాఖ ప్రత్యేకంగా వెబ్ పోర్టల్ తీసుకొచ్చింది. hpfsproject.com వెబ్‌సైట్‌లోకి వెళ్లి తొలుత రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఫోన్‌నంబర్‌నే యూజర్ ఐడీగా వినియోగించుకొని, పాస్‌వర్డ్ సృష్టించుకోవాలి. తర్వాత యూజర్ నేమ్, పాస్‌వర్డ్ లేదా ఓటీపీతో లాగిన్ అయ్యి దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి సంబంధించిన సమగ్ర యూజర్ మాన్యువల్‌ను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. దరఖాస్తు విధానానికి సంబంధించిన ఉత్తర్వులు కూడా వెబ్‌సైట్‌లో పెట్టారు.

విశాఖలో గరిష్ఠం

ఎక్సైజ్ శాఖ నోటిఫై చేసిన 3,396 దుకాణాల్లో 2,261 (66.57 శాతం) మండలాల్లోనే ఏర్పాటు చేయనుంది. నగరపాలక సంస్థల పరిధిలో 511, పురపాలక సంఘాల్లో 499, నగర పంచాయతీల్లో 125 చొప్పున నోటిఫై చేసింది. అత్యధికంగా విశాఖపట్నం కార్పొరేషన్ పరిధిలో 136, గుంటూరులో 52 చొప్పున ప్రకటించింది. జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా తిరుపతిలో 227, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో 40 దుకాణాలను నోటిఫై చేసింది.

అందుబాటులో కోరుకున్న మద్యం బ్రాండ్లు

నూతన మద్యం విధానంలో భాగంగా దుకాణాల్లో నేషనల్, మల్టీ నేషనల్ బ్రాండ్లను అందుబాటులో ఉంచనుంది. వినియోగదారులు కోరుకునే బ్రాండ్లన్నీ విక్రయిస్తారు. సరఫరా కంపెనీల నుంచి మద్యం కొనుగోలు కోసం చెల్లించే బేసిక్ ప్రైస్ (మూల ధర)ను చెల్లించేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆధ్వర్యంలో కమిటీ వేయనుంది. 90 రోజుల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం మద్యంపై 10 రకాల పన్నులు విధిస్తుండగా, తాజా విధానంలో వాటిని ఆరుకు కుదించారు. ఎక్సైజ్ డ్యూటీ, రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్, వ్యాట్, స్పెషల్ మార్జిన్, అదనపు రిటైల్ ఎక్సైజ్ సుంకం, రౌండింగ్ ఆఫ్ పన్నులు ఉంటాయి.

జిల్లాల వారీగా అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో నోటిఫై చేసిన మద్యం దుకాణాల సంఖ్య

జిల్లా	దుకాణాలు
శ్రీకాకుళం	158
విజయనగరం	153
పార్వతీపురం మన్యం	52
అల్లూరి సీతారామరాజు	40
విశాఖపట్నం	155
అనకాపల్లి	136
కాకినాడ	155
డా.బీఆర్.అంబేడ్కర్ కోనసీమ	133
తూర్పుగోదావరి	125
పశ్చిమగోదావరి	175
ఏలూరు	144
కృష్ణా	123
ఎన్టీఆర్	113
గుంటూరు	127
బాపట్ల	117
పల్నాడు	129
ప్రకాశం	171
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు	182
కర్నూలు	99
నంద్యాల	105
అనంతపురం	136
శ్రీసత్యసాయి	87
వైఎస్సార్	139
అన్నమయ్య	111
చిత్తూరు	104
తిరుపతి	227

పట్టా, డీకేటీ భూముల్లో ఇసుక తవ్వకాలకు ఓకే

నదీగర్భంలో జిల్లా ఇసుక కమిటీ ద్వారా తవ్వకాలు

- పట్టాదారుకు టన్నుకు రూ.60 చొప్పున చెల్లింపు
- నదీగర్భం బయట పట్టాదారే తవ్వి, విక్రయించేందుకు అవకాశం
- గరిష్ఠంగా టన్ను రూ.250కి మించి అమ్మకూడదు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో నదీగర్భంలో, నదిని ఆనుకొని ఉన్న పట్టా, డీకేటీ భూముల్లో ఇసుక తవ్వకాలకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇసుక కొరతను తీర్చేందుకు ఆయా భూముల్లో మేటవేసిన ఇసుకను తవ్వి, విక్రయించేందుకు అవకాశం కల్పించింది. నదీగర్భం లోపల ఉండే భూముల్లోని ఇసుకను జిల్లాస్థాయి ఇసుక కమిటీ ద్వారా తవ్వి విక్రయించనుండగా, నదీగర్భం బయట ఉండే భూముల్లో నేరుగా పట్టాదారే తవ్వుకునేందుకు వీలు కల్పించారు. ఈ మేరకు గనులశాఖ ముఖ్యకార్యదర్శి ముకేశ్‌కుమార్‌మీనా మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. వెంటనే ఈ ఆదేశాలు అమల్లోకి వస్తాయి. పట్టా, డీకేటీ భూముల్లో ఇసుక తవ్వకాలకు మూడు రకాలుగా వీలు కల్పించారు.



పట్టాదారుకు ఇలా..

- నదీగర్భం లోపల భూముల్లో ఇసుక మేటలు ఉంటే.. పట్టాదారు దరఖాస్తు చేసుకోవాలి. పట్టాదారు పాస్‌పుస్తకం, టైటిల్‌డీడ్ అందజేయాలి. అందులో ఇసుక తవ్వకాలకు అంగీకరిస్తున్నట్లు పేర్కొనాలి.
- వీటిని జిల్లాస్థాయి ఇసుక కమిటీ ఆదేశాలతో తహసీల్దార్, మండల వ్యవసాయశాఖ అధికారి, భూగర్భజలశాఖ అధికారి, జలవనరులశాఖ ఈఈ, జిల్లా గనులశాఖ అధికారితో కూడిన బృందం క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తుంది.
- తర్వాత ఆ భూముల్లో ఇసుక తవ్వకాలకు మైనింగ్ ప్లాన్, పర్యావరణ, పీసీబీ అనుమతులను కలెక్టర్ పేరుతో జిల్లా గనులశాఖ అధికారి తీసుకుంటారు. ఈ ఫీజులన్నీ ప్రభుత్వమే చెల్లిస్తుంది.
- అనుమతులు వచ్చాక, పట్టాదారుతో జిల్లా ఇసుక కమిటీ ఒప్పందం చేసుకుంటుంది. తర్వాత ఈ కమిటీ ద్వారా ఇసుక తవ్వి, విక్రయిస్తారు. ఇలా తవ్విన ఇసుకలో టన్నుకు రూ.60 చొప్పున పట్టాదారుకు చెల్లిస్తారు.
- ఈ ఇసుక నిల్వలను శాండ్ పోర్టల్‌లో చూపించి, ఆన్‌లైన్ బుకింగ్‌తోనే విక్రయిస్తారు.

ప్రభుత్వ పనులకే..

- నదీగర్భం బయట ఉన్న భూముల్లో.. గతంలో వరదల వల్ల ఇసుక మేటలు వేసి, మున్ముందు మళ్లీ వరదలతో ఇసుక వచ్చే అవకాశం లేని భూముల్లో జిల్లా ఇసుక కమిటీ ద్వారానే తవ్వకాలు జరిపిస్తారు. ఇలాంటి భూముల్లో తవ్వకాలకు అనుమతులన్నీ జిల్లా గనులశాఖ అధికారులే తీసుకుంటారు. ఈ ఇసుకను ప్రభుత్వ పనులకే వినియోగిస్తారు.

అనుమతులు తెచ్చుకోవాల్సింది పట్టాదారే

■ నదీగర్భం బయట భూముల్లో గతంలో వరదలతో ఇసుక మేటలు ఏర్పడి, మళ్లీ భవిష్యత్‌లో వరదల వల్ల ఇసుక వచ్చే అవకాశం ఉన్నచోట్ల.. పట్టాదారే ఇసుక తవ్వకాలు చేసేందుకు అనుమతిస్తారు. అయితే వీటికి 5 కి.మీ. పరిధిలో ప్రభుత్వ రీచ్‌లు గానీ, పూడిక రూపంలో ఇసుక తవ్వే పాయింట్లు గానీ ఉండకూడదు. ■ పట్టాదారు దరఖాస్తు చేసుకుంటే, ఆయా శాఖల అధికారుల బృందం పరిశీలించి, జిల్లా ఇసుక కమిటీకి నివేదిక ఇచ్చాక, అది అనుమతిస్తుంది. ■ తర్వాత పట్టాదారు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తెచ్చుకోవాలి. ■ అనంతరం పట్టాదారు తన భూమిలో ఇసుక తవ్వి, గనులశాఖ పోర్టల్ ద్వారా టన్ను రూ.250కి విక్రయించాలి. ఇందులో టన్నుకు రూ.88 సీనరేజి కింద మినహాయిస్తారు.

వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరకు రెక్కలు

- విజయవాడలో ఇక రూ.1,918

ఈనాడు వాణిజ్య విభాగం: రెస్టారెంట్లలో, ఇతర వాణిజ్య అవసరాలకు వినియోగించే 19 కేజీల గ్యాస్ సిలిండర్ ధరను ఈ నెల 1 నుంచి (మంగళవారం) పెంచినట్లు చమురు మార్కెటింగ్ సంస్థలు ప్రకటించాయి. హైదరాబాద్‌లో ఈ సిలిండర్ ధర రూ.1919 నుంచి రూ.48 పెరిగి రూ.1967కు చేరింది. విజయవాడలో రూ.1,870 నుంచి రూ.48 అధికమై రూ.1,918కి చేరినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సిలిండర్ ధరను ఆగస్టు, సెప్టెంబరులలో కూడా పెంచారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలకు అనుగుణంగా వీటి ధరలను కంపెనీలు సవరిస్తుంటాయి. ఇళ్లలో వినియోగించే 14.2 కిలోల గ్యాస్ సిలిండర్ ధరలో మార్పులేమీ చేయలేదు.

పేదలకు రాయితీపై కందిపప్పు, పంచదార

- రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచే మొదలైన పంపిణీ

రేషన్ దుకాణాల ద్వారా తెల్లకార్డుదారులకు రాయితీపై కందిపప్పు, పంచదార పంపిణీ 16 నెలల తర్వాత మళ్లీ మొదలైంది. దసరాకు ముందే రూ.67కు కిలో కందిపప్పు, రూ.17కు అరకిలో పంచదార పంపిణీ చేయాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిద్వారా 1.48 కోట్ల కుటుంబాలకు లబ్ధి కలగనుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో గతేడాది జూన్ నుంచి కందిపప్పు పంపిణీ నిలిపివేయడంతో అప్పటి నుంచి కార్డుదారులు కిలో రూ.170కు బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేస్తున్నారు. కొత్త ప్రభుత్వం వచ్చాక కందిపప్పు పంపిణీపై దృష్టి పెట్టింది. మూడు నెలల పాటు సరఫరా చేసేందుకు రెండుసార్లు టెండర్లు పిలిచారు. ఇటీవలే ఖరారు చేసి అక్టోబరు నుంచి కార్డుదారులకు పంపిణీ ప్రారంభించారు. సరఫరాలో జాప్యం కారణంగా కొన్ని జిల్లాలకు కందిపప్పు నిల్వలు ఆలస్యంగా చేరినా.. మిగతాచోట్ల మంగళవారం నుంచి పంపిణీ ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.


వైకాపా హయాంలో కిలో కోత పెట్టి..

2019 వరకు రేషన్ కార్డుదారులకు రాయితీపై కిలో రూ.40 చొప్పున రెండు కిలోల కందిపప్పు ఇచ్చేవారు. వైకాపా రావడంతోనే కోత పెట్టి కేవలం కిలో చొప్పున పంపిణీ చేసింది. 2020 ఏప్రిల్ నుంచి కిలో ధర రూ.67కు పెంచింది. అయినా పూర్తిస్థాయిలో కార్డుదారులకు పంపిణీ చేయలేదు. ప్రతి నెలా మొత్తం కార్డుల్లో 25% నుంచి 35% మందికి మాత్రమే పప్పు అందేది. 2021 నవంబరు నుంచి 2023 డిసెంబరు వరకు చూస్తే సగటున 30% కుటుంబాలకే కందిపప్పు ఇచ్చారు. జూన్ నుంచి పంపిణీ నిలిపివేశారు. ప్రతి నెలా ధరలు పెరిగి వినియోగదారులపై భారం పడుతున్నా పట్టించుకోలేదు.

జనవరి నుంచి తృణధాన్యాల పంపిణీకి ప్రణాళికలు: మంత్రి నాదెండ్ల

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రతి నెలా రేషన్ కార్డుదారులకు రాయితీపై కందిపప్పు, పంచదార అందిస్తామని.. వచ్చే ఏడాది జనవరి నుంచి తృణధాన్యాలు కూడా పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. తెనాలిలో మంగళవారం ఆయన కార్డుదారులకు రాయితీపై కిలో కందిపప్పు, అర కిలో పంచదార అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఎందుకా విజ్ఞానం?



మంచి వ్యక్తిత్వం లేనివారికి ఎంతటి విజ్ఞానం ఉన్నా అది దుష్ట శక్తి కిందే లెక్క. మనం ప్రపంచంలో తరచూ చూస్తుండే 'మహా తెలివైన దొంగలు', 'పెద్దమనుషుల్లాంటి వంచకులు' ఈ కోవలోని వారే!

– మహాత్మా గాంధీ

టెట్ పరీక్షకు వేళాయె..!

ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఏర్పాట్లు

కానూరు, తాడిగడప, న్యూస్‌టుడే

ఏపీటెట్-2024 పరీక్ష ఈనెల 3 నుంచి 21 వరకు జరగనుంది. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో సీబీటీ(కంప్యూటర్ ఆధారిత పరీక్ష) ఆన్‌లైన్ విధానంలో నిర్వహించనున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో అధికారులు ఇప్పటికే దాదాపు ఏర్పాట్లు పూర్తి చేశారు. అభ్యర్థులకు ఈ మేరకు సమాచారం పంపించారు.

	ఎన్టీఆర్ జిల్లా	కృష్ణా జిల్లా
మొత్తం అభ్యర్థులు	32,309	25,780
పరీక్ష కేంద్రాలు	6	3
హెల్ప్ డెస్క్ నెంబర్లు	9676300884 9440506411 9154473676	9700882034 9700857223

(ఉదయం 7.30 నుంచి సాయంత్రం 7 వరకు మాత్రమే)

పరీక్ష సమయం: ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 వరకు, 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

డిపార్టుమెంట్ అధికారుల నియామకం



ప్రతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించడానికి డిపార్టుమెంట్ అధికారులను నియమించడం జరిగింది. ఫ్లైయింగ్ స్క్వాడ్‌గా ఇద్దరు ఏడీలు, ఇద్దరు ఎంఈవోలను ఏర్పాటు చేశాం. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేశాం. విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులుంటే హెల్ప్ డెస్క్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. - యువీ సుబ్బారావు, డీఈవో, ఎన్టీఆర్ జిల్లా

ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు



అభ్యర్థులు పరీక్షకు గంట ముందుగా ఉదయం 8.30 గంటలకే, మధ్యాహ్నం 1.30 గంటలకే చేరుకోవాలి. హాల్ టికెట్‌లో ఫొటోలేనివారు తాజా పాస్‌ఫోటోతో(ఆధార్/పాన్ కార్డు/ ఓటరుకార్డు)తో హాజరుకావాలి. కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశాం. - తాహెరాసుల్తానా, డీఈవో, కృష్ణా జిల్లా

సామాన్య భక్తులకు ప్రథమ ప్రాధాన్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : సామాన్య భక్తుల దర్శనానికి ప్రథమ ప్రాధాన్యం ఇచ్చి దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఇంద్రకీలాద్రి దిగువన మోడల్ గెస్టు హౌస్‌లో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు సుజనాచౌదరి, గద్దె రామ్మోహనరావు, బొండ ఉమామహేశ్వరరావు గతంలో ఎదురైన సమస్యలను మంత్రి ఆనం దృష్టికి తీసుకొచ్చారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అమ్మవారి దర్శనం, లడ్డూ, పులిహోర, అన్నప్రసాదం అందించేందుకు నిర్ణయించామని చెప్పారు. వీఐపీ దర్శనాలు సైతం ఉదయం 8 నుంచి 10 గంటలు, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటలు ఉంటుందన్నారు. వీఐపీలు ముందస్తుగా స్లాట్‌లో వస్తే ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రొటోకాల్ దర్శనం లభిస్తుందన్నారు. 13 శాఖలతో సమీక్ష నిర్వహించి ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ దసరా ఏర్పాట్లు గతంలో కంటే మెరుగ్గా చేపట్టేందుకు దేవాదాయ శాఖ చర్యలు తీసుకోవడం ప్రశంసనీయమన్నారు. అనంతరం కృష్ణమ్మకు హారతి అందించారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కలెక్టర్ సృజన, ఈవో రామారావు పాల్గొన్నారు.



కృష్ణమ్మకు హారతి ఇస్తున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, హోం మంత్రి వంగలపూడి అనిత తదితరులు

దసరా నాటికి విజయ డెయిరీ పునరుద్ధరణ

చిట్టినగర్, న్యూస్‌టుడే

విజయ డెయిరీ 60 ఏళ్ల చరిత్రలో ఏనాడు మూతపడలేదు. అలాంటిది బుడమేరు వరద వల్ల డెయిరీ ముంపునకు గురైంది. పది రోజుల పాటు ఫ్యాక్టరీలోని యంత్రాలు, ఇతర సామగ్రి నీటిలోనే ఉన్నాయి. బురద పట్టి యంత్రాలు తుప్పు పట్టి ఏ ఒక్కటీ పని చేయని పరిస్థితి. ఈ నేపథ్యంలో వరద వీడిన దగ్గర నుంచి అధికారులు, సిబ్బంది, టెక్నిషియన్లు శరవేగంగా మరమ్మతులు చేస్తున్నారు. ఇందులో ప్రధానమైన, పాలను నిర్దిష్టమైన రీతిలో కూలింగ్ చేసే రిఫ్రిజిరేటర్ విభాగంలో 270 హెచ్‌పీ సామర్థ్యం కలిగిన కంప్రెషర్లు దెబ్బతిన్నాయి. ప్యానల్ బోర్డులు పనికి రాకుండా పోయాయి. దీంతో వాటిని బాగు చేస్తున్నారు. ఎలక్ట్రికల్ విభాగం నీట మునగడంతో ప్యానల్ బోర్డులతో పాటు మెయిన్ కేబుల్స్ పాడయ్యాయి. భూగర్భంలో ఉన్న ఈ కేబుల్స్‌ను పూర్తిగా తనిఖీ చేసి వినియోగంలోకి తీసుకొచ్చేందుకు శ్రమిస్తున్నారు.



రిఫ్రిజిరేటర్ విభాగంలో మరమ్మతులు చేస్తున్న సిబ్బంది



కేబుల్స్ విభాగంలో ఇలా..

కామధేను ఫ్యాక్టరీ ఆదుకుంది

దెబ్బతిన్న ఫ్యాక్టరీ గురించి 'న్యూస్‌టుడే'తో ఛైర్మన్ ఆంజనేయులు ఇలా మాట్లాడారు. వరదలో డెయిరీ మునిగిపోవడంతో 60 ఏళ్లు వెనక్కి వెళ్లాల్సి వచ్చేది. మార్కెట్ దెబ్బతిందీ. వినియోగదారులు విజయ పాలను మరచిపోయే పరిస్థితి దాపురించేది. రైతులు ప్రత్యామ్నయం చూసుకునే వారు. పోటీ కంపెనీలు ఇదే అదునుగా మార్కెట్‌లో దూసుకుపోయేవి. మళ్లీ మొదలు నుంచి రావాల్సి వచ్చేది. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తమ పాలక వర్గం నిర్ణయం మేరకు, పాల రైతుల సహకారంతో హనుమాన్ జంక్షన్ వీరవల్లిలో కామధేనువు పేరుతో కొత్తగా ఫ్యాక్టరీ నిర్మించడం వల్ల ఈ విపత్తు నుంచి బయటపడ్డాం. ఎక్కడా వినియోగదారుడికి, పాలరైతులకు ఇబ్బంది లేకుండా అక్కడ నుంచి పాలు, పాల పదార్థాలు, ఇతర వస్తువులను యథావిధిగా అందించడంతో ప్రజల్లో విజయ బ్రాండ్‌కు ఎలాంటి ఆటంకం రాలేదు. పాత ఫ్యాక్టరీ దసరా నాటికి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసుకుని వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు ఛైర్మన్ చలసాని ఆంజనేయులు తెలిపారు.

బసవతారకం ఆస్పత్రిలో ఉచిత కన్సల్టేషన్

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో అక్టోబరు 1 నుంచి 20వ తేదీ వరకు మహిళా క్యాన్సర్ రోగులకు ఉచిత కన్సల్టేషన్ ఉంటుందని ఆసుపత్రి వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపాయి. అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో 'స్క్రీనింగ్ ప్రోగ్రామ్ ఫర్ ఉమెన్' పేరిట ఈ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. అన్ని పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కన్సల్టేషన్ ఉంటుందని, మ్యామోగ్రామ్ పరీక్షల్లో 25 శాతం రాయితీ, ఇతర పరీక్షల్లో 10 శాతం రాయితీ ఇస్తున్నట్లు వెల్లడించారు. వివరాలకు ఫోన్‌నం. 040- 23551235, 23550967లను సంప్రదించవచ్చని సూచించారు.

ప్రజాప్రతినిధులకు ఆహ్వానం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : ఇంద్రకీలాద్రిపై ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే దసరా ఉత్సవాలకు కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావల్సిందిగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని), పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరిలను దేవస్థానం ఈవో రామారావు వారి నివాసాలకు వెళ్లి మంగళవారం ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను అందజేయడంతో పాటు వేదాశీర్వచనం, ప్రసాదాలు అందజేశారు. ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాస శాస్త్రి పాల్గొన్నారు.



ఎంపీ శివనాథ్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఈవో రామారావు, పక్కన వైదిక కమిటీ సభ్యులు



పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరికి..

4న శాప్ నూతన ఛైర్మన్ బాధ్యతల స్వీకరణ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) నూతన ఛైర్మన్‌గా అనిమిని రవినాయుడు ఈ నెల 4వ తేదీన బాధ్యతలు చేపట్టనున్నారు. ఇటీవల శాప్ బోర్డు పదవీ కాలం ముగిసింది. శాప్ ఛైర్మన్‌గా రవినాయుడిని నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. రవినాయుడు 4వ తేదీ ఉదయం 11 గంటలకు స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి హాజరుకానున్నారు.

నవరాత్రి ఉత్సవాలు... ట్రాఫిక్ మళ్లింపు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల సందర్భంగా.. నగరం మీదుగా వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తున్నట్లు ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు తెలిపారు. ఈ నెల 2 నుంచి 13వ తేదీ వరకు ఈ మళ్లింపులు ఉంటాయని మంగళవారం ఆయన ఓ ప్రకటనలో వెల్లడించారు.

భారీ, చిన్న వాహనాలు ఇలా వెళ్లాలి..

☛ హైదరాబాద్ నుంచి చెన్నై వెళ్లే భారీ వాహనాలను నార్కెట్‌పల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ల, అద్దంకి, మేదరమెట్ల మీదుగా చెన్నైకు మళ్లిస్తారు. చిన్న వాహనాలను ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, స్వాతి కూడలి, కనకదుర్గా పైవంతెన, కృష్ణలంక, కనకదుర్గమ్మ వారధి, తాడేపల్లి మీదుగా చెన్నైకు మళ్లిస్తారు. తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో వెను తిరుగుతాయి.

☛ హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే భారీ వాహనాలను.. ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, నూజివీడు, హనుమాన్‌జంక్షన్, ఏలూరు మీదుగా విశాఖపట్నం వైపు మళ్లిస్తారు. అదే విధంగా చిన్న వాహనాలను ఇబ్రహీంపట్నం, గొల్లపూడి వై.కూడలి, కబేలా సెంటర్, సీవీఆర్ పైవంతెన, పైపుల రోడ్డు, కండ్రిక, బోడపాడు ఆర్‌యూబీ, ఔటర్ రింగ్‌రోడ్డు, ముస్తాబాద, చిన అవుటపల్లి మీదుగా విశాఖపట్నం మళ్లిస్తారు. తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో వెను తిరుగుతాయి.

☛ విశాఖపట్నం నుంచి చెన్నై వెళ్లే భారీ వాహనాలను హనుమాన్‌జంక్షన్, గుడివాడ, పామర్రు, అవనిగడ్డ, పెనమూడి వారధి, రేపల్లె, చీరాల, ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్లిస్తారు. చిన్న వాహనాలను గన్నవరం, నిడమానూరు, బెంజిసర్కిల్, కనకదుర్గమ్మ వారిధి మీదుగా చెన్నైకు పంపిస్తారు. రామవరప్పాడు వద్ద ట్రాఫిక్ రద్దీ పెరిగితే.. తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా బందరురోడ్డు, అక్కడి నుంచి బెంజిసర్కిల్ మీదుగా మళ్లిస్తారు. తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో వెనుతిరుగుతాయి.

☛ గుంటూరు నుంచి విశాఖపట్నం వెళ్లే భారీ వాహనాలను బుడంపాడు, తెనాలి, పెనుమూడి వారధి, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా ఏలూరు, విశాఖపట్నం వైపు మళ్లిస్తారు. చిన్న వాహనాలను గుంటూరు, కనకదుర్గమ్మ వారిధి, బెంజిసర్కిల్ పైవంతెన, రామవరప్పాడు, నిడమానూరు, గన్నవరం మీదుగా మళ్లిస్తారు. తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో వెను తిరుగుతాయి.

యుగపురుషుడు ఎన్టీఆర్ : పురందేశ్వరి

భవానీపురం, న్యూస్‌టుడే : కలియుగంలో ఎంతో మంది పుణ్యాత్ములు జన్మించినా తన యశస్సునంతటిని భారత జాతిపై ప్రసరింపజేసిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. నగరంలోని ప్రసాద్ వి.పొట్లూరి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఆంగ్ల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలపాటి పూర్ణచంద్రరావు రచించిన 'ఎన్.టి.ఆర్.శతకం' పుస్తకాన్ని పురందేశ్వరి విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఎన్నో విభిన్నమైన పాత్రలకు సజీవరూపం కల్పించి ప్రేక్షకుల మనసుల్లో శాశ్వతముద్ర వేశారన్నారు. పరిపూర్ణమైన వ్యక్తిత్వానికి నిర్వచనం ఎన్టీఆర్ అని, అలాంటి గొప్ప వ్యక్తికి కుమార్తెగా జన్మించడం అదృష్టంగా భావిస్తున్నానని వెల్లడించారు. రచయిత పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేసిన మహోన్నత వ్యక్తుల్లో ఎన్టీఆర్ ఒకరని తెలిపారు. అలాంటి వ్యక్తి గురించి పుస్తకం రాయడం సంతోషంగా ఉందన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరు జయప్రకాష్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న పురందేశ్వరి, రచయిత పూర్ణచంద్రరావు, జయప్రకాష్ నారాయణ